# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU


ఎడిటర్ : బొల్లెపాక రాజేష్


తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 295 | మంగళవారం | 25 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in







# సాంకేతిక లోపాలే..
# కారణమా..?

- దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్ ఓపెనింగ్ పనులు రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్
- ఒకట్రెండు రోజుల్లో సమస్య పరిష్కారమవుతుంది
- జనగామ జిల్లాలో చాలావరకు పంటలు ఎండిపోతున్నాయి.. ?
- దాదాపు ఐదు రోజులుగా టెక్నికల్ టీమ్ తలపడుతున్నా..

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు :**
దేవాదుల ప్రాజెక్ట్ పనులు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. దేవన్నపేట పంప్ హౌజ్‌లోని మోటార్లలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వీటిని ఆన్ చేసేందుకు టెక్నికల్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు జనగామ జిల్లాలో చాలావరకు పంటలు ఎండిపోతుండటం తో రైతుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది.దేవాదుల ప్రాజెక్టు థర్డ్ ఫేజ్‌లో భాగంగా హనుమకొండ జిల్లా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్ ఓపెనింగ్ పనులు రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. ఓ వైపు కరువు పరిస్థి తుల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంటలు ఎండిపోతుండగా.. దేవన్నపేట పంప్ హౌజ్‌లోని మూడు మోటార్లలో ఒకదానిని ప్రారంభించి, అత్యవసరంగా సాగునీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్లాన్ చేసింది మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇతర నేతలు ఒక మోటార్‌ను ప్రారంభించేందుకు అక్కడికి వెళ్లారు. కానీ మోటార్లు, పంపింగ్ వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా మోటార్‌ను ఆన్ చేయలేకపోయారు. దీంతోనే సాంకేతిక లోపాన్ని సవరించేందుకు ఆస్ట్రియా దేశం నుంచి ప్రత్యేక టీమ్‌ను సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ రప్పించింది. దాదాపు ఐదు రోజులుగా టెక్నికల్ టీమ్ తలపడుతున్నా.. ఇంతవరకు మోటార్ ఆన్ కాకపోవడంతో ప్రభుత్వ పెద్దలు కూడా తలలు పట్టుకోవాల్సి వస్తోంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి టీడీపీ ప్రభుత్వం 2004లో రూ.6016 కోట్ల అంచనా వ్యయంతో జువ్వాడి చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులు ప్రారంభించింది. కానీ ఆ తరువాత ప్రభుత్వం మారిపోగా.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్సార్ పీరియడ్‌లో దేవాదుల ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. ఈ మేరకు వైఎస్సార్ హయాంలోనే దేవాదుల ప్రాజెక్ట్ ఫస్ట్, సెకండ్ ఫేజ్ పనులు పూర్తయ్యాయి. కాగా ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో 6.21 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు చేపట్టిన థర్డ్ ఫేజ్ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి.తెలంగాణ ఏర్పడిన తరువాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పదేళ్ల కాలం పాటు దేవాదుల థర్డ్ ఫేజ్ పనులు నత్తనడకన సాగగా.. ఇప్పుడిప్పుడే చివరి దశకు చేరుతున్నాయి. కాగా థర్డ్ ఫేజ్ కింద ములుగు జిల్లా రామప్ప చెరువు నుంచి హనుమకొండ జిల్లా ధర్మసాగర్ వరకు రూ.1410 కోట్లతో టన్నెల నిర్మాణం చేపట్టారు. మొదట 54.88 కిలోమీటర్ల మేర దీనిని తవ్వాలని నిర్ణయించగా.. ఈ మేరకు హెచ్సీ, మెయిల్ కంపెనీలు జాయింట్ వెంచర్ లో పనులు దక్కించుకున్నాయి. అనంతరం సబ్ లీజ్ పై కోస్టల్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు పనుల బాధ్యతను అప్పగించారు. వాస్తవా నికి ఈ టన్నెల్ పనులు కూడా 2011 డిసెంబర్ నాటికే పూర్తి కావాల్సి ఉంది. కానీ హనుమకొండ జిల్లా శాయంపేట మండలం చలివాగు ప్రాజెక్టు వద్ద టన్నెల్‌కు బుంగపడి లోపలికి నీళ్లు చేరడంతో ముగ్గురు కార్మికులు దుర్మరణం చెందారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం, బీఆర్ఎస్ సర్కార్ పనులను కోస్టల్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నుంచి మేఘా సంస్థకు అప్పగించడంతో అప్పటి నుంచి పనులు ఆగుతూ సాగుతూ నడుస్తు న్నాయి. దేవాదుల ఎత్తిపోతల ఎత్తిపోతల పథకం థర్డ్ ఫేజ్‌లో భాగంగా హసన్ పర్తి..

■ మిగతా 6లో..



## కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా
# బంద్ అయిపోయింది

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణలో మైనారిటీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కానీ, ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల పాలనలో ఏం చేసిందో నాకంటే మీకే బాగా ఎక్కువ తెలుసని అన్నారు. రంజాన్ నెలలో పేద ముస్లిం సోదరుల కుటుంబాలకు కేసీఆర్ రంజాన్ తోఫా ఇచ్చేవారని.. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్ అయిపోయిందని అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మదీనా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులకు కేసీఆర్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న గత 12-13 ఏండ్లుగా ప్రతి ఏటా ఇక్కడ ఇఫ్తార్ విందులో పాల్గొంటున్నానని చెప్పారు. మీకు, నాకు మధ్య ఉన్నది విడదీయరాని బంధమని వ్యాఖ్యానించారు. మైనారిటీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్కూళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో విలీనం చేస్తున్నదని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటివరకు ఈ స్కూళ్లకు ఉన్న మైనారిటీ గుర్తింపు లేకుండా పోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో హోంమంత్రిగా మైనారిటీ వర్గానికి చెందిన మహమూద్ అలీని కేసీఆర్ నియమించి గౌరవం ఇచ్చారని తెలిపారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులను నియమించినా అందులో మైనారిటీ మంత్రి ఉన్నారని.. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 మంది మంత్రులను నియమించినా అందులో ఒక్క మైనారిటీ మంత్రికి కూడా చోటు లేరని విమర్శించారు. మైనారిటీ వారు మంత్రిగా ఉండాలి కదా. ఆ ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలె అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ఎక్కడా గొడవలు లేవు,



## బండి సంజయ్ మీద
# చర్యలు తీసుకోండి..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ ఆదివారం బీజేపీ ఆఫీసులో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు డా. కుర్వ విజయ్ కుమార్, అశ్విన్ రావు, పాల్గొన్నారు.



## బెట్టింగ్ యాప్ కేసు.. వారే
# టార్గెట్‌గా పోలీసుల యాక్షన్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. యాప్ల యజమానులే లక్ష్యంగా పోలీసుల చర్యలు చేపట్టారు. ఈ కేసులో సెలబ్రిటీలను సాక్షులుగా చేర్చే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. యాప్ నిర్వాహకులే టార్గెట్‌గా కొత్త సెక్షన్లు ప్రయోగిస్తున్నారు. మొత్తం 19 మందిని నిందితులుగా చేర్చి విచారణ చేపట్టనున్నారు. ఈ వ్యవహారంలో కోర్టులో మియాపూర్ పోలీసులు మెమో దాఖలు చేశారు. యాప్ ప్రమోషన్స్ చేసిన వాళ్ళ స్టేట్‌మెంట్ రికార్డ్ చేయనున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేసిన వారిని ఛార్జ్ షీట్‌లో సాక్షులుగా చేర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు బెట్టింగ్ యాప్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఓవైపు ఇన్ఫ్లుయెన్సర్లను, యూట్యూబర్లను కూడా పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటి వరకు యాప్స్ ప్రమోషన్స్ చేసిన వారి మీదనే కేసులు నమోదు చేసిన పోలీసులు.. తాజాగా యాప్స్ ఓనర్స్‌పై ఫోకస్ చేశారు. ఇందులో భాగంగా సుమారు 19 మంది బెట్టింగ్ యాప్ ఓనర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇందులో వివిధ రకాల బెట్టింగ్ య

## తెలంగాణ హైకోర్టులో గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. గ్రూప్ 1 మెయిన్స్ రీవాల్యుయేషన్ జరిపించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. గ్రూప్ 1 మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల (తెలుగు, ఇంగ్లీష్) పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు.తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు చెప్పుకొచ్చారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది.కాగా.. ఈనెలలోనే (మార్చి) గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ రిలీజ్ చేసింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది టీజీపీఎస్సీ. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసింది.

## కృష్ణా జలాల్లో నీటి కొరత
# ఉండటం వాస్తవమే..

**సూర్యాపేట, తెలంగాణముచ్చట్లు :**
సూర్యాపేట జిల్లాలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పాలకీడు మండలం జానపహాడ్ దర్గాను సందర్శించారు. ఈ నెల 30 న మట్టపల్లిలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30న హుజుర్ నగర్ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణిని ప్రారంభిస్తారు. ఏప్రిల్ నెల నుండి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తాం. రాష్ట్రంలో 84%మందికి సన్న బియ్యం అందుతాయి. దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల పేదలు తినకుండా అమ్ముకున్నారు. కృష్ణా జలాల్లో నీటి కొరత ఉండటం వాస్తవమే. శ్రీశైలం నుంచి కరెంట్ తయారీకీ విడుదల చేసిన నీటిని సాగర్ ప్రాజెక్ట్ లోకి విడుదల చేస్తాం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు అన్ని పూర్తి చేస్తాం. సాగర్ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టీజేఎఫ్ లక్ష్యం

-జర్నలిస్టు కుటుంబ సభ్యులందరికీ హెల్త్ కార్డులు
- ప్రెస్‌క్లబ్‌లో హెల్త్ కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించిన టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో మూడు రోజులపాటు ప్రత్యేక క్యాంపు




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఃజర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) పనిచేస్తోందని, జర్నలిస్టు కుటుంబ సభ్యులందరూ తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో మూడు రోజులపాటు మార్చి 24 నుండి 26 వరకు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు.ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... రాత్రింబవళ్లు విధి నిర్వహణలో ఉంటూ, ఉరుకుల పరుగుల జీవితంలో కంటికి నిద్ర లేకుండా పని జర్నలిస్టులకు తప్పకుండా హెల్త్ కార్డు కలిగి ఉండాలని సూచించారు.ఎవరో వస్తారు.. మరెవరో ఆదుకుంటారని వారికోసం ఎదురు చూస్తే ప్రయోజనం ఉండదని, మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఐదు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా ఈ కార్డు ద్వారా పొందవచ్చని, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డుల జారీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సెంటర్ వద్ద ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ కు అనుసంధానం అయి ఉంటే 2 సార్లు ఓటిపి చెప్పి వెంటనే హెల్త్ కార్డులు వెంటనే పొందవచ్చని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి శ్రేయస్సే ముఖ్యమని తమ టీజెఎఫ్ యూనియన్ నిరంతరం ముందు ఉండి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజెఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, యూనియన్ నాయకులు అంతోటి శ్రీనివాస్, కె. గోవింద్, ఉల్లోజి రమేష్, రోషి రెడ్డి, ఎస్ డి న్యూస్ యాదగిరి, పిసి డబ్ల్యు నరేష్, జీకే న్యూస్ నరేష్, వెంకట్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి రచయిత బుక్కా సత్యనారాయణకు నంది పురస్కారం ప్రధానం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రముఖ సాహితీవేత్త వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బుక్కా సత్యనారాయణకు సాహిత్యంలో నంది పురస్కారం లభించింది. వీరు రచించిన మట్టి మనుషుల మౌనం నివురు గప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం తదితర పుస్తకాలను రచించి పలు సామాజిక అంశాలపై తన కలం ద్వారా ప్రజలలో చైతన్యం రగిలించిన బుక్కా సత్యనారాయణకు ఈ నెల 23 న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్వేజనా సుఖినో భవంతు సామాజిక సేవా సంస్థ నంది పురస్కారం ప్రధానం చేశారు.2009 నుంచి ప్రారంభమైన బుక్కా సాహితీ ప్రస్థానంలో 2017లో హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో కవిత గానం చేసి అప్పటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా సాహితీ పురస్కారాన్ని నగదు పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలో నిర్వహించిన ఒకటి నుండి ఆరు ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అన్నింటిలో తన సాహితీ ప్రతిభతో పురస్కారాలను సొంతం చేసుకున్నారు. ప్రముఖ తెలంగాణ మహా కవి సాహితీ దిగ్గజం డాక్టర్ సి.నారాయణరెడ్డి గజల్ మాస్టారు ముమ్మారు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధ ప్రసాద్ గుత్తికొండ సుబ్బారావు జివి పూర్ణచంద్రరావు చేతుల మీదుగా పలుమార్లు సాహితీ పురస్కారాలను అందుకుని జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారు. హైదరాబాద్ విజయవాడ ఒంగోలు భీమవరం రాజమండ్రి వరంగల్ విశాఖపట్నం ఖమ్మం కరీంనగర్ నిజామాబాద్ తదితర ప్రాంతాలలో జరిగిన సాహితీ సభలలో తన కవితలతో అందరిని చైతన్యపరిచారు. కీర్తి పుర స్కారాన్ని అందుకున్నా రు. ఆరవ ప్రపంచ మహాసభలో సమన్వయ కర్తగా బాధ్యతలు అప్ప గించారు.ఆ సభలో హైకో ర్టు న్యాయవాది మరియు సుప్రీంకోర్టు మాజీ న్యాయవాది అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కొలకనూరు ఇనాక్ లక్ష్మీప్రసాద్ వారి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు.

వికాస వేదిక సాహితీ సంస్థ అధ్యక్షులుగా మునిసిపల్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సీనియర్ సిటిజన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా వివిధ సామాజిక అంశాలపై సేవలు చేయుట కరోనా సమ యంలో వైద్య సేవలు మృతి చెందిన వారిని ఖననం చేయు ట ఆపదలో ఉన్న వారిని రక్షించుట ఇలాంటి సామాజిక అంశాలపై సేవ చేస్తున్నారు.ప్రభుత్వం సాంస్కృతిక శాఖ వారు ఆధ్వర్యంలో చేపట్టిన సాహిత్య అంశాలపై కవిత శీర్షికలు చదివినందుకు ఖమ్మం జిల్లా కలెక్టర్లచే సన్మానాలు రసం ప్రశంసా పత్రాలు పొందారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో సూపర్డెంట్‌గా పదవీ విరమణ చేసిన బుగ్గ సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. టీఎన్జీవోస్ నాయకుడిగా ఉద్యో గులకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించి అందరికీ అందరి చేత ప్రశంసలు పొందారు.ఈ పురస్కారము అందుకోవటం పట్ల తోటి కవులు సాహితీ దిగ్గజాలు అయినా గౌరవనీయులు సాధనాల వెంకటస్వామి నాయు డు లెనిన్ శ్రీనివాస్ ఆంగోతు జయవాసు కొంపెల్లి రామయ్య ఆవుల వీరభద్రం ప్రకృతి ప్రేమికుడు సినీ గాయకుడు కవి రచయిత జయరాజు ప్రపంచ తెలుగు రచయితల మహాసభల కార్యదర్శి జివి పూర్ణచంద్ర గుత్తికొండ సుబ్బారావు, అవినిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గాయకులు పాగి వెంకన్న గోవిందు పమ్మి రవి రెంటాల చిన్న హుస్సేన్ గాజుల భారతి గుర్రపు సత్యనా రాయణ మందుల వీరభద్రం వేల శ్రీనివాస్ గరిడేపల్లి శోభనాద్రి ఎడవెల్లి శైలజ శ్రీనివాస్ తిరుమలగిరి సంధ్య యువ కవులు గుడిసే రాజశేఖర్ గుడిసె వంశీకృష్ణ భార్గవ్, జాషువా సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బువ్వా శ్రీనివాసరావు కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు పెద్దగంటి వెంకటయ్య రౌతు రవి మేడ శేషగిరి అక్షరాల తోవ నిర్వాహకులు విద్యావంతులు మేధావి వర్గం ఇతర సాహితీ సంస్థల వారు అభినందించారు.

# రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి



రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, వైరా కృషి విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహించిన మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 1950 తరువాత దేశంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆహార సంక్షోభ ప్రమాదం వచ్చినప్పుడు ఆధునిక పద్ధతులలో వ్యవసాయంపై దృష్టి సారించి, హరిత విప్లవం లక్ష్యంగా కృషిచేసి ప్రస్తుతం దేశ అవసరాలకు మించి పండించే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గత 15 నుంచి 20 సంవత్సరాలుగా రైతుల ఆదాయం తగ్గుతుందని అన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా కూడా రైతులు నష్టపోతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, వారికి ప్రత్యామ్నాయ పంటలపై అవసరమైన సహాయ, సహకారాలు, మార్కెటింగ్ అవకాశాలు చూపకపోవడం వల్ల వరి పంట విస్తీర్ణం విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గతంలో సంవత్సరానికి 40 వేలు ఎకరానికి వరిపై వచ్చేదని, ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు. రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్‌గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు.

ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు. నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు. ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు.మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం, రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికా రులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం, మండలం, డివిజన్, జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, మం డల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ ఆధ్వర్యంలో 7 శాఖలకు సంబంధించిన అధికారు లు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు.నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ అధి కారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. సమన్వయంతో పనిచేయ డం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న చట్టాలు, వ్యవస్థ నుంచే మంచి మార్పు తీసుకుని రావచ్చని అన్నారు. యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని, భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల యం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ ఎం యాదాద్రి, వరంగల్ ఆర్.ఏఆర్ఎస్. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ఉమా రెడ్డి, డిడిఏ సింగా రెడ్డి, ఆర్ఈఏసి మెంబర్ టి. రాణాప్రతాప్, సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం వ్యవసాయ అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పగిడిపల్లి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**



ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, జాషువా సాహిత్య వేదిక ఖమ్మం ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ లభించింది. కాకతీయ విశ్వవిద్యాల యం తెలుగు విభాగం నందు ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 'డాక్టర్ సీతారాం సాహిత్యం – ఒక అధ్యయనం' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందినట్లు కంట్రోల్లర్ అఫ్ ఎక్సమినేషన్ వారు ప్రకటించారు. ఈ మేరకు పగిడిపల్లికి పలువురు అభినందనలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో... తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాగలిగొండ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు.. చెక్కులను తీసుకున్నవారు ఏపూరి లక్ష్మి భర్త లింగయ్య 30,000/- రూపాయలు ఎస్ కే సలీం పాషా 30 వేల రూపాయలు అరికోట్ల మౌనిక భర్త హరీష్ 27,500 చాట్ల శ్రీను 27,500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో... గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణ మాజీ సర్పంచ్ జముల కృష్ణారెడ్డి, జోనల్ ఇన్చార్జీలు పిఏసిఎస్ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, గ్రామ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం రామారావు, కిసాన్ జిల్లా అధ్యక్షులు మద్దినేని లక్ష్మయ్య , యూత్ కాంగ్రెస్ ,పంది మురళీకృష్ణ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యం, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలశౌరి జయరాజు, ఫకీర్ సాహెబ్, హనుమంతరావు, ప్రభాకరావు పాల్గొన్నారు సీఎంఆర్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి భట్టికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే, డిసిసిబి డైరెక్టర్





**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశువుల సంత ఎదురుగా శ్రీ విజయదుర్గా ఫిల్లింగ్ స్టేషన్ వారి నూతన పెట్రోల్ బంక్ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు ధరావత్ బాలు, ధరావత్ హరిత కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండాయిగూడెం పిఎసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తండ్రిగారైన ధనియాకుల వీరయ్య దశదిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, బానోత్ నరసింహ నాయక్, బానోత్ కస్తూరిబాయి మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, సామినేని మోహన్ రావు బాదావత్ నాగరాజు బత్తుల వీరబా బు, చల్ల మల్లయ్య బండి ఉపేందర్ మొగిలి శ్రీను చిట్టిబాబు, పాటిబండ ప్రసాదు చింటూ దండగల దేవేంద్ర, కొమ్మి నేని శ్రీను, కొమ్మినేని అప్పారావు, దొడ్డ ఏసు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన వేల్పుల వెంకట రామారావు తాను ఓం శ్రీ సాయి బాలాజీ సెక్యూరిటీ సంస్థ నందు ఫీల్డ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నానని, డిసెంబర్, జనవరి సంబంధించిన జీతం రాలేదని, తన జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగానికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్‌కు చెందిన కే. లక్ష్మణ్ తన బాబు సెంచరీస్కూల్‌లో 4వ తరగతి చదువుతున్నారని, స్కూల్ యాజమాన్యం తన బాబుని చిన్నచూపు చూస్తుందని, ఫీజు కట్టలేదని వేధిస్తుందని, సెంచరీ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలానికి చెందిన రిపోర్టర్లు బైరం ప్రసాదరావు, హనుమంతరావు, శివ రాజు సతీష్ సింగారెడ్డి పాలెం రెవిన్యూ పరిధి సర్వే నెంబర్ 159 లో పది మంది విలేకరులకు ప్లాట్లు పంపిణీ చేశారని, జాతీయ రహదారిలో 7 ప్లాట్లు పోగా, 3 మిగిలాయని, వాటిలో తహసిల్దార్ ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టారని, వీటిని పరిశీలించి భూమి తమకు తిరిగి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ నేలకొండపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్



తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మరణించిన పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తాం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పోలీసు భద్రత పథకం పోలీసు కుటుంబాలలో కొత్త వెలుగులు నింపుతూ, ఆర్థిక భరోసా కల్పిస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, పిసి-508 కుటుంబానికి పోలీసు భద్రత నుండి మంజూరైన 8,00000/- లక్షల చెక్కును, శ్రీనివాసులు భార్య శ్రీలక్ష్మి, కుమార్తె, సాహితి వారి కుటుంబ సభ్యులకు కలిసి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ భద్రత చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసు శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు. అదే విధంగా భద్రత స్కీమ్ ద్వారా చనిపోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమములో పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు శాశ్వత అన్నదాన కార్యక్రమం ప్రారంభం




**-అనాధ ఆశ్రమ వర్కింగ్ ప్రెసిడెంట్ విట్టా శ్రీనివాస్ రెడ్డి**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి చేయూత అనాధాశ్రమం ఆధ్వర్యంలో మండల పరిధిలోని మూడు గ్రామాల వయోవృద్ధులకు ఉచిత శాశ్వత అన్నదాన కార్యక్రమాన్ని చేయూత మాతృసేవా అనాధాశ్రమం వర్కింగ్ ప్రెసిడెంట్ విట్ట శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. మండల పరిధిలోని చిన్న మందడి, వీరయ్య పల్లి, దొడగుంటపల్లి గ్రామాలలో ఉన్నా ఆధారం లేని వయో వృద్ధులకు రోజుకు రెండు పూటలా శాశ్వతంగా నిత్య అన్నదాన కార్యక్రమంను ప్రారంభించినట్లు సంస్థ అధ్యక్షులు విట్టా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయగారి ప్రభాకర్ రెడ్డి, రాజప్రకాశ్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,చిట్యాల వెంకటయ్య,. నాగేంద్రం యాదవ్. మాజీ సర్పంచ్ వరలక్ష్మి. అశోక్ రెడ్డి. శేఖర్ రెడ్డి. సుదర్శన్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి పత్రం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ముజమిల్ ఖాన్ కి మహిళా సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మహిళలు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని గ్రానైట్ వర్కర్స్, ఫ్యాన్సీ స్టోర్స్, టైలరింబగ్, పూల కొట్టు, బ్యాంగిల్ స్టోర్స్, ప్రైవేట్ టీచర్, బట్టల షాప్ ఇలా అన్నిచోట్ల మహిళలు పనిచేసుకుంటూ కుటుంబ జీవనం కొనసాగిస్తున్నారు. మహిళలకి ప్రధాన సమస్య ఆర్థిక ఇబ్బంది కనుక స్వయం ఉపాధి అవకాశాల్ని అర్హులైన మహిళకు ఇవ్వాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు అర్హులైన మహిళలకి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరనారీ సావిత్రిబాయి పూలే మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పి.ఆర్ దేవి, జిల్లా నాయకులు కటకం వెంకటలక్ష్మి, భూక్య మణి, తిప్పర్తి రమ్య, ఇనపనూరి నాగలక్ష్మి, కామన అనంతలక్ష్మి, వరద లలిత, మండల్ భవాని, కోటేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న మడిపల్లి భాస్కర్ గౌడ్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
సోమవారం చింతకాని మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ షరీద్ మస్తాన్ అవలియా ఉర్సు ఉత్సవం కార్యక్రమంకు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ హాజరై బాబా వారికి పూలు గంధం సమర్పించారు. ఈ కార్యక్రమం లో చింతకాని మండలం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె మజీద్, ఖాసీం, దేశాబోయిన వెంకటేశ్వర్లు పాలుగోన్నారు.



## మాకు పారితోషకాలు ఇప్పించండి సారు!

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
వేంసూరు మండల ఇంచార్జ్ తహసీల్దార్ జె.బాబ్జి ప్రసాద్‌కి సమగ్ర సర్వే డ్యూటీ సర్టిఫికెట్స్ అందించాలని ,రెమ్యూనరేషన్,డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కు పారితోషకం అందించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వేంసూరు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిర్మల కుమారి,మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరాచారి, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, విఓటిటి కన్వీనర్ మారేశ్వర రావులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ..






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం బీకే బజార్ మస్జీద్ నందు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన చేశారు.రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ముస్లిం మైనారిటీ సోదరులందరు ఎంతో పవిత్రతో ఈ రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,కార్పొరేటర్ మక్బుల్, నాగండ్ల కోటేశ్వరరావు,తోట రామారావు,సోహైల్, ముజాహిద్,తోసిఫ్,పాషా,పిరోజ్,కపిల్‌మున్నా,చోటు పాల్గొన్నారు.

## నకిరేకల్ పదో తరగతి పేపర్ లీక్

– విద్యా వ్యవస్థపై మాయని మచ్చ"

**నల్గొండ,తెలంగాణ ముచ్చట్లు :** నల్గొండ జిల్లా నకిరేకల్లో పదో తరగతి పరీక్ష పత్రం లీక్ అంశం విద్యా వ్యవస్థపై మరోసారి చెరగని మచ్చగా నిలిచింది. ఈ ఘటనలో 12 మంది పై కేసులు నమోదు చేసారు. ఒక విద్యార్థిని రెండు సంవత్సరాల పాటు డిబార్ చేయబడింది.నల్గొండ జిల్లా నకిరేకల్ లో పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజే పదవ తరగతి తెలుగు పేపర్ లేకేజి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. "మార్చి 24, 2024న నకిరేకల్లో పదో తరగతి తెలుగు పరీక్ష పేపర్ లీక్ కావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగించింది. పరీక్ష ప్రారంభమైన కొన్ని నిమిషాలకే పేపర్ బయటకు రావడం విద్యా వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించింది. ఈ ఘటన నకిరేకల్లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి లీక్ అయింది. దీనికి బాధ్యుడైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతించకపోవడం, కట్టుదిట్టమైనా నిఘా వున్నా పేపర్ ఎలా లీక్ అయ్యింది అనే దానిపైన అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ?

## ఏదుల మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించండి





**- మార్నింగ్ వాక్‌లో రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
ఏదుల మండలంలో కనీస సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం ఏదులకు చేరుకున్న రాచాలకు మాజీ సర్పంచ్ మశన్న ఆద్వర్యంలో బాణసంచా, డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు.వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో స్థానిక ప్రజలతో కలిసి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నడక కొనసాగించారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు.ప్రాథమిక పాఠశాలలో 164 మంది విద్యార్థులు ఉన్నారని, తరగతి గదులు మాత్రం రెండే ఉండటంతో...శిధిలావస్థలో ఉన్న భవనాల్లోనే విద్యను అభ్యసిస్తున్నారన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరితగతిన నూతన భవనాలను నిర్మించడంతో పాటు ఒక బోర్ వేయించి, విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు.మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలని కోరారు. స్థానికంగా గతంలో ఉన్న బస్సు షెల్టర్ రోడ్డు విస్తరణలో పోవడంతో ప్రస్తుతం ప్రయాణికులకు షెల్టర్ లేకుండా పోయిందని, కావున ప్రయాణికుల సౌకర్యార్థం ఒక బస్టాండ్ నిర్మించాలన్నారు.తమకు విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, ప్రస్తుతం చిన్నంబావి ఫీడర్ నుంచి విద్యుత్తు సరఫరా చేస్తుండటంతో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, అక్కడి నుంచి కాకుండా చెన్నారం లేదా వనపర్తి ఫీడరుకు కలపాలని, అదే విధంగా రాజాపూర్ మరియు మాచుపల్లి నుండి ఏదుల మండల కేంద్రానికి బిటి రోడ్డు సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర సమస్యలపై మాజీ సర్పంచ్, తదితరులు రాచాలకు వినతి పత్రం అందజేశారు.గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, మిషన్ భగీరథ నీరు వారానికోసారి కూడా రాకపోవడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్టానిక ప్రజలు రాచాలతో మొరపెట్టుకున్నారు.దీనిపై స్పందించిన రాచాల ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసినా అధికారుల సరైన ప్రణాళిక లేని కారణంగా తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, తాగునీటి కోసం ప్రత్యేక శాఖ ఉన్న కూడా అధికారుల పట్టింపేది అని మండిపడ్డారు.తమ దృష్టికి వచ్చిన సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎర్రగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మశన్న, బీసీ పొలిటికల్ జెఎసి మండల అధ్యక్షుడు గువ్వల హనుమంతు, ప్రధాన కార్యదర్శి జానకిరామ్, పరశురాం, జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్ రాష్ట్ర కార్యదర్శి వి వి గౌడ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు గుర్రం రాఘవేందర్, కొత్తకోట పట్టణ కొత్తకోట అధ్యక్షుడు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, శ్రీరంగపురం అధ్యక్షుడు నాగరాజు, రామన్ గౌడ్ పాల్గొన్నారు.

## సహర్ హౌజ్‌ను సందర్శించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్, టీడబ్ల్యూజేఎఫ్ నేత సయ్యద్ ఖదీర్..

**-యువతతో ఆత్మీయ సమ్మేళనంలో యూత్ ఐకాన్స్ డాక్టర్ ప్రదీప్, టిడబ్లూజే ఎఫ్. నేత సయ్యద్ ఖదీర్..**
**- ఖమ్మం కోటకు విద్యుత్ దీపాల అలంకరణతో కొత్త శోభ..**
**-విద్యుత్ వెలుగులతో మురిసిపోతున్న యువత, ఖమ్మం ఖిల్లా..**
**-ఖిల్లా ముఖద్వారంలో సెల్ఫీ డయాస్ స్పెషల్ ఎట్రాక్షన్...**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఖిల్లా వాసులు, యువత ఖమ్మం ఖిల్లాకు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.. దీంతో ఖమ్మం ఖిల్లా కోటకు కొత్త వెలుగులు వచ్చిన నేపథ్యంలో టిడబ్ల్యూజేఎఫ్ నేత సయ్యద్ ఖదీర్ నేతృత్వంలో ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌నీ ఆహ్వా నించగా.. డాక్టర్ కూరపాటి ప్రదీప్ ఖమ్మం ఖిల్లా , సహెర్ హౌజ్ ను సందర్శించారు. ఈమేరకు డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ... ఎలాంటి స్వార్థం, లాభాపేక్ష లేకుండా ఉపవాస దీక్ష నిర్వహించే వారికోసం సహర్ హౌజ్ ద్వారా ఉచిత భోజన సదు పాయాన్ని వేలాదిమందికి అందజేయడం మానవ జాతి ఐక్యతకు నిదర్శనం అని డాక్టర్ కూరపాటి ప్రదీప్, అన్నారు.. డాక్టర్ కూరపాటి ప్రదీప్ తో ఖిల్లా వాసులు, నేతలు, యూత్ సెల్ఫీ దిగారు.. దీంతో డాక్టర్ కూర పాటి ప్రదీప్ తన్మత్వానికి లోనై యువత తన పట్ల చూపు తున్న అభిమానానికి ఫిదా అవుతున్నానని సంతో షాన్ని వ్యక్తం చేశారు.. అనంతరం టిడబ్ల్యూజెఎఫ్ నేత సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం సంద ర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని వ్యాపార సముదా యాలైన అజీజ్ గల్లి ఖమ్మం ఖిల్లాలో గగనతల విద్యుత్ తోరణాల అలంకరణ



విద్యుత్ కాంతుల అందాలు చూస్తుంటే ధరిత్రిపై రంగవల్లుల వలె ఆనందాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు. నమాజుల అనంతరం ఖిల ప్రారంభంలో గల సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీలు, అక్కడే వున్న సులేమాన్ బ్లాక్‌టీను సేవించి యువత తమ నివాసాలకు చేరుకోవడం ఐక్యతకు చిహ్నామని వారన్నారు.ఖమ్మం నగరానికే మణిహారంగా ఖిల్లా పర్యాటక క్షేత్రంగా మారింది. జిల్లా ముఖద్వారంలో రంజాన్ పండుగకు చెందిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో యువత సెల్ఫీలు దిగుతూ మురిసిపోతున్నారు.

# ఒకే దేశం..ఒకే ఎన్నికల సంస్కరణల కార్యశాల

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:**
జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలోని చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో ఒకే దేశం -ఒకే ఎన్నిక అంశంపై కార్యశాల నిర్వహించారు. బీజేపీ జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ సూచన మేరకు, ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఏక కాలిక ఎన్నికల సంస్కరణల కార్యశాల కన్వీనర్ వెలిశాల శ్రీనివాస్, కో-కన్వీనర్ పోలా బోయిన జోగులు నేతృత్వంలో ఏర్పాటు చేశారు. చిన్న పెండ్యాలలోని తాళ్లపల్లి వెంకటేశ్వర్లు హాల్లో నిర్వహించిన ఈ కార్యశాలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, సుంకరనేని కోటేశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశ ఆర్థిక పురోగతికి ఒకే దేశం- ఒకే ఎన్నికలు అవసరమని, జమిలి ఎన్నికలు జరిగితే పరి పాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోకల సంపత్ రెడ్డి,



బార్నేని శ్రీనివాస్ గౌడ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్, ఇల్లందల సుదర్శన్, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, మండల మహిళా మోర్చా నేత ఆరూరి ప్రణీత, మండల ప్రధాన కార్యదర్శి ముక్కెర శ్రవణ్ యాదవ్,రజనీకాంత్ పాల్గొన్నారు.





## హెల్త్ క్లినిక్ రూమ్‌లో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

**-కలెక్టరేట్‌లోని హెల్త్ క్లినిక్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన క్లినిక్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
ఉద్యోగులు, కలెక్టరేట్‌కు వచ్చే పౌరుల కోసం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఉద్యోగులు, కలెక్టరేట్‌కు వచ్చే పౌరుల కోసం ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ హెల్త్ క్లినిక్ రూమ్‌ను కాంతివంతంగా, అనువుగా ఉండే విధంగా చూడాలని అన్నారు. క్లినిక్ రూమ్ నందు ఒక మహిళా డాక్టర్ విధులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. క్లినిక్ రూమ్‌లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, క్లినిక్ రూమ్‌లో అవసరమైన సెల్ఫ్‌లు, కుర్చీలు, ఇతర సామాగ్రి కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన రైల్వే ఎస్పీ

**సికింద్రాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**
అగంతకుడి నుండి తప్పించుకోడానికి ఎంఎం టీ ఎస్ రైల్ నుండి యువతి దూకింది. గాంధీలో చికిత్స పొందుతున్న యువతిని తెలంగాణ జీఆర్పీ ఎస్పీ చందన దీప్తిపరామర్శించారు. చందన దీప్తి మాట్లాడుతూ యువతి పరిస్తితి ప్రాణాపాయం నుండి బయట పడింది. కానీ ఇంకా ఆ భయం నుండి బయట పడలేదు. తెల్లాపూర్ టు మేడ్చల్ ఎంఎంటీ ఎస్ రైల్ లో సికింద్రాబాద్ లో ఎక్కడం జరిగింది. మహిళా బోగీలో ఆమెతో పాటు ఉన్న ఇద్దరు ఇతర మహిళలు అల్వాల్ స్టేషన్ లో దిగిపోయారు. కొంపల్లి సమీపంలోకి రైల్ చేరుకున్న సమయంలో గుర్తు తెలియని యువకుడు ఆమెను బలవంతం చేయబోయాడు. అతడినుండి తప్పించుకునే ప్రయత్నంలో రైల్ నుండి కిందకు దూకినట్లు బాధితురాలు తెలిపింది. ఆ యువకుడు రైల్ లోకి ఎప్పుడు వచ్చాడనే విషయాన్ని బాధితురాలు చెప్పలేకపోతుంది. నాలుగు ప్రత్యేక దళాలు ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నాం. సీసీ కెమెరాలు దృశ్యాలు, సాంకేతిక ఆధారాల సేకరణలో రెండు దళాలు ఉన్నాయని అన్నారు.

## పోలీసుల ముందు యాంకర్ శ్యామల

హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు : హైదరాబాద్ బెట్టింగ్ యాప్స్ కేసులో నటి, యాంకర్ శ్యామల పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. అనంతరం ఆమె మీడియా తో మాట్లాడుతూ.. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోందని... విషయం కోర్టులో ఉందని, ఈ సమయంలో దీనిపై మాట్లాడడం సరికాదని అన్నారు. పోలీసుల విచారణకు సహకరిస్తామని, చట్టం, న్యాయవ్యవస్థపై నమ్మకముందని అన్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేయడం తప్పేనని.. దీనివల్ల నష్టపోయిన కుటుంబాల లోటు తీర్చలేమని.. ఇక ముందు ఇలాంటివి జరగకుండా చూసుకుంటామని శ్యామల స్పష్టం చేశారు.బెట్టింగ్ యాప్స్ కేసులో యాంకర్ శ్యామల తన న్యాయవాదితో కలిసి పోలీసుల విచారణకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఆమె స్టేట్ మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు. సుమారు గంటన్నర పాటు ఆమెను పోలీసులు విచారించారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూములు అందించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపిన దయానంద్





**సత్తుపల్లి, ఆర్‌సీ, తెలంగాణ ముచ్చట్లు:**
కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో నిర్మించనున్న ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం భూమిని అందించిన రైతులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గానికి రూ.200 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించేందుకు సుమారు 25 ఎకరాలు భూమి రైతులు ఇచ్చారు.ఈ నేపథ్యంలో రైతులను వ్యక్తిగతంగా కలుసుకున్న డాక్టర్ మట్టా దయానంద్, వారిని పేరుపేరునా అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో చర్చించి త్వరలోనే శంకుస్థాపన చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ప్రభుత్వ అధికారులు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ దోమ



ఆనంద్, చెన్నూరు గ్రామ రైతులు, సీనియర్ నాయకుడు పసుమర్తి చందద్రావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చి 26న మహిళలకు జాబ్ మేళా నిర్వహణ

**-జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి**
**-డిగ్రీ అర్హత గల మహిళలు మాత్రమే జాబ్ మేళాకు హాజరు కావాలి**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 26న బుధవారం ఉదయం 10.00 గంటలకు తనికెళ్ల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల (కేరాఫ్ లక్ష్య ఇంజనీరింగ్ కళాశాల, ఖమ్మం) నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, విజయవాడలో పని చేసే విధంగా ఫాక్స్ కాన్, సెన్సా కోర్, ఆల్ఫా, భారత్ బయో టెక్, శిందర్, లైఫ్ సర్కిల్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎలాన్సర్ ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, జస్ట్ ఇన్ ఫౌండేషన్, సీతారం స్పిన్నర్స్ ప్రైవేటు లిమిటెడ్, జి ఎం.ఆర్. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఎంపవర్మెంట్ సర్వీసెస్, క్రీం స్టోన్ కంపెనీలలో పని చేయుటకు 18-30 సంవత్సరాల వయస్సు గల డిగ్రీ పాసైన మహిళలు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 18 వేల వరకు ఉంటుందని అన్నారు.మొత్తం దాదాపు 1370 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో మహిళలు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఐపీఎల్ బెట్టింగ్ యువత భవిష్యత్తును నాశనం చేస్తుంది

**- ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్**

**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:**
ఐపీఎల్ సీజన్ సందర్భంగా ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ మోసాల విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో "ఆన్లైన్ బెట్టింగ్ అక్రమం మాత్రమే కాకుండా, వ్యక్తిగతంగా, ఆర్థికంగా యువతను నాశనం చేసే ఉగ్ర విషం" అని హెచ్చరించారు.'ఒక్కసారి బెట్టింగ్ ప్రారంభిస్తే.. కోరిక పెరుగుతూ వాస్తవికత కోల్పోతారు. లాభం ఆశించి మొదట్లో గెలిచినట్టు కనిపించినా, చివరికి తీవ్రంగా నష్టపోతారు. అప్పుల ఊబిలో చిక్కుకుని కుటుంబ సభ్యులకు భారం అవుతున్నారు. కొందరు నేరాల్లోకి దిగి శిక్ష అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది" అని ఆయన తెలిపారు.

**ఆన్లైన్ బెట్టింగ్ - యువతకు మాయల కుళాయి**
ఆన్లైన్ బెట్టింగ్ గ్యాంగ్‌లు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాల ఆశ చూపి యువతను ప్రలోభాలకు గురిచేస్తున్నాయని, నేరపూరిత కార్యకలాపాలకు ఈ బెట్టింగ్ ఒక గేటువేగా మారుతోందని సీఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. "స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి. తప్పుడు మార్గాల్లోకి వెళ్లడం ద్వారా జీవితాన్ని నాశనం చేసుకోకూడదు" అని యువతకు సూచించారు.



**కఠిన చర్యలు తప్పవు**
ఆన్లైన్ బెట్టింగ్ లింకులు షేర్ చేసినా, వాటిని ఉపయోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. "బెట్టింగ్ ముఠాల గుట్టురట్టుచేస్తూ, ఇందులో పాల్పడినవారిపై కఠినంగా వ్యవహరిస్తాం. ఎవరైనా బెట్టింగ్ గేమ్స్‌లో ఇరుక్కుంటే, పోలీసులకు సమాచారం అం దించాలని" ప్రజలకు విజ్ఞప్తి చేశారు.'ఆన్లైన్ బెట్టింగ్ యు వత భవిష్యత్తును చీకటిలో నెట్టేస్తుంది. సమయానికి జా గ్రత్త పడితేనే సమస్యల నుంచి బయటపడగలం" అ ని ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నిరసన

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు:** రెండు లక్షల రూపాయల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, భారత రాష్ట్ర సమితి శాసనసభ సభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు నల్లబ్యాడ్జీలతో అసెంబ్లీ సమావేశాలకు హాజరై నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేయకుండా మాట తప్పిందని సభలో నినాదాలు చేశారు. "రుణమాఫీ బూటకం, కాంగ్రెస్ నాటకం!" "రెండు లక్షల రుణమాఫీ అరకొర, కాంగ్రెస్ కొరకొర!"మాట తప్పిన కాంగ్రెస్ డౌన్ డౌన్!" అంటూ నినదించారు.


## కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్ అయిపోయింది

మొదటిపేజీ తరువాయి
కానీ ఇవాళ చాలాచోట్ల గొడవలు జరుగుతున్నాయని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది బడ్జెట్‌లో మైనారిటీల కోసం 3 వేల కోట్లు పెట్టింది. కానీ, వెయ్యి కోట్లు మాత్రమే విడుదల చేసిందని అన్నారు. అవి కూడా ఖర్చు చేయలేదు, దీనిపై నేను అసెంబ్లీలో ప్రశ్నించానని తెలిపారు. 40 ఏండ్ల నుంచి అడుగుతున్నా ఇక్కడ మదీనా మసీదు మరమ్మత్తులు చేయలేదని.. కేసీఆర్ హయాంలోనే పనులు చేపట్టారని గుర్తుచేశారు. స్థలం సరిపోకపోతే 10 కోట్ల రూపాయలతో సేకరించమని కేసీఆర్ చెప్పారని అన్నారు. 4 కోట్ల రూపాయలతో మదీనా ఫంక్షన్ హాల్ షాదీఖానా నిర్మాణం చేపట్టారని చెప్పారు. ప్రజ్ఞాపూర్, తూప్రాన్‌తో పాటు, జిల్లాలో అంతటా ఖబరస్తాన్ పనులు చేపట్టారని అన్నారు. కేసీఆర్ మంజూరు చేసిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని.. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పనులను తిరిగి ప్రారంభించాలని కోరారు.

## బెట్టింగ్ యాప్ కేసు.. వారే టార్గెట్‌గా పోలీసుల యాక్షన్

మొదటిపేజీ తరువాయి
గూప్స్ ఉన్నాయి. వీరంతా కూడా కొంతకాలంగా ఈ బెట్టింగ్ యాప్స్‌కు యాజమానులుగా ఉన్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ వల్ల చాలా మంది నష్టపోయారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసిన వారిని మాత్రమే కాకుండా బెట్టింగ్ యాప్ ఓనర్లను లక్ష్యంగా చేసుకుని పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకు అనుగుణంగానే ప్రమోటర్లను కాకుండా బెట్టింగ్ యాప్ యాజమాన్యాలపై కేసులు నమోదు చేశారు. ఇక.. బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసి వారిని విచారణకు పిలిచి వారి వద్ద నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తున్నారు పోలీసులు. ప్రమోటర్స్ స్టేట్‌మెంట్లనే కాకుండా బెట్టింగ్ యాప్స్ యాజమాన్యులను కూడా ఇందులో భాగస్వాములను చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్ఫుయెన్సర్లను చార్జ్‌షీట్‌లో సాక్షులుగా పరిగణించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు బెట్టింగ్ ఇన్ఫుయెన్సర్లు, యూట్యూబర్ల చుట్టూ తిరిగి ఈ వ్యవహారం ఇప్పుడు బెట్టింగ్ యాప్స్ ఓనర్ల మెడకు చుట్టుకోబోతోంది.

## పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జహీరపుర నందు బిఆర్ఎస్ ఎస్టి సెల్ నాయకుడు డోన్వాన్ శ్రీను గృహప్రవేశం కార్యక్రమానికి హాజరయ్యారు.ఖమ్మం ఖానాపురం నందు బిఆర్ఎస్ రఘునాథపాలెం ఎస్టి సెల్ నాయకుడు గోరియా గృహప్రవేశం కార్యక్రమానికి హాజరయ్యారు. కామేపల్లి మండలం పండితాపురం పిఎ సిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తండ్రి వీరయ్య ఇటీవల మరణించగా సోమవారం వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమా సోమవారం నివాళులు అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామం మారం లక్ష్మారెడ్డి ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు. బాధ్యతండా మాజీ సర్పంచ్ దేవా కాలికి గాయం కాగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మండల అధ్యక్షుడు వీరునాయక్,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు,డోన్వాన్ రవి సరస్వతి,చిరుమామిళ్ల నాగేశ్వరరావు,వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ సర్పంచ్ హరిప్రసాద్ మెంటం రామారావు,ప్రదీప్,వెంకటేశ్వర్లు,పిన్ని కోటేశ్వరరావు, శ్రీనివాస్,మనోహర్ రెడ్డి,నాయకులు సూర్య, గౌస్, అనిల్, రాధాకృష్ణ, దయాకర్,అశోక్, అఫ్రోజ్ బిక్షం,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ముఖ గుర్తింపు అటెండెన్స్ ప్రక్రియ విరమించుకోవాలి

పెద్దపల్లిప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :
రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో పని చేసే ఉద్యోగుల ముఖ గుర్తింపు జియో అటెండెన్స్ సిస్టమ్ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్- 1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయి రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితోపాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి. రాజశేఖర్, ఎ శ్రీనివాస్, రమేష్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైద్య ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మొబైల్ ఎనేబుల్డ్ ఫేషియల్ అథెంటికేషన్ అండ్ జియో ఫీల్డ్ హాజరు అమలు చేయుటకు ఉద్యోగుల వివరాల సేకరణకు విడుదల చేసిన సర్క్యులర్ వెంటనే రద్దు చేయాలని ఉద్యోగుల పక్షాన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ సిస్టం మొదటగా ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టి పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాలు, పల్లె దావఖాన, బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, పలు ఇనిస్టిట్యూషన్లలో ఈ సిస్టం అమలు చేయడం వలన క్షేత్ర స్థాయి ఉద్యోగుల సమయం వృదా చెయ్యడం తప్ప ప్రభుత్వానికి మరే లాంటి ప్రయోజనం లేదన్నారు. దీంతో ఉద్యోగులకు తగిన సమయం సరిపడక, ఆరోగ్య కార్యక్రమాల అమలుకు బంగం కలిగే ప్రమాదం లేకపోలేదన్నారు. వెంటనే విరమించుకోచాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, ఆశావర్కర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తూన్నారని, ఏటా పెరిగిపోతున్న ఆరోగ్య కార్యక్రమాలతో క్షేత్రస్థాయి సిబ్బంది పని ఒత్తిడికి గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆశావర్కర్లకు కనీస ఫిక్సుడు వేతనాల అమలు, రెగ్యూలర్ నియామకాలలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చే వెయిటేజీ, ఉద్యోగుల పదోన్నతులు వంటి అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. హేచ్ -1 యూనియన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల సాధనకు కృషిచేస్తుందన్నారు. అనంతరం పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఆరెల్లి లక్ష్మణ్, కార్యదర్శిగా నాగభూషణం, కోశాధికారిగా సీతారమయ్య, అడ్వైజర్ గా మేరీ సంపూర్ణ, మరో 30 మందితో జిల్లా కమిటి ఏర్పాటు చేశారు. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి రాజశేఖర్, రాష్ట్ర నాయకులు ఏ. శ్రీనివాసు, శ్రీనివాస్, వినిత్ లు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఏపీ కొత్త డీజీపీ ఎవరు..?

**విజయవాడ, మార్చి 24, (న్యూస్ పల్స్)**
ఏపీకి కొత్త పోలీస్ బాస్ ఎవరు? ఇన్చార్జ్ డిజిపిగా ఉన్న హరీష్ కుమార్ గుప్తా స్థానంలో కొత్త డిజిపి ఎంపిక కోసం కసరత్తు ప్రారంభం అయింది. రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు సీనియర్ ఐపిఎస్ అధికారుల పేర్లను యుపిఎస్సి కి పంపింది. ఇందులో మూడు పేర్లను ఎంపిక చేసి తిరిగి యుపిఎస్సి ప్రభుత్వానికి పంపుతుంది. ఇందులో ఒకరిని రాష్ట్ర ప్రభుత్వం డిజిపిగా నియమించే అవకాశం ఉంది. దీంతో కొత్త డిజిపి ఎవరు అన్నదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. గతంలో డీజీపీగా ద్వారకా తిరుమలరావు ఉండేవారు. ఆయన పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం కొత్త డీజీపీని ఎంపిక చేయాల్సి ఉంది. హరీష్ కుమార్ గుప్తా తాత్కాలిక డిజిపిగానే కొనసాగుతూ వచ్చారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా నియమించింది. అయితే ద్వారకా తిరుమలరావును ఎంపిక చేయగా.. ఆయన పదవీ విరమణ చేశారు. దీంతో ఇప్పుడు పూర్తిస్థాయి డీజీపీ ఎంపిక అనివార్యంగా మారింది. హరీష్ కుమార్ గుప్తాతో పాటు ఐదుగురు పేర్లను యూపీఎస్సీకి పంపింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందులో సీనియర్ ఐపీఎస్ లు మాదిరెడ్డి ప్రతాప్, రాజేంద్రనాథ్ రెడ్డి, కుమార్ విశ్వజిత్, సుబ్రహ్మణ్యం ఉన్నారు. వీరిలో ముగ్గురిని యుపిఎస్సి ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపనుంది. ప్రస్తుతం ఎన్డీఏ అధికారంలో ఉంది. కేంద్ర ప్రభుత్వంలో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. దీంతో డిజిపి ఎంపిక రాష్ట్ర ప్రభుత్వ ఇష్టం పై ఆధారపడి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎవరికి బొట్టు పెడితే వారు డిజిపిగా నియమితులు కావడం ఖాయం. అయితే మరోసారి హరీష్ కుమార్ గుప్తాకు అవకాశం ఇస్తారా? లేకుంటే కొత్త అధికారిని తెరపైకి తెస్తారా అన్నది చూడాలి. అయితే రాజేంద్రనాథ్ రెడ్డి ఎంపిక ఉండదు. గతంలో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజిపిగా పనిచేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుకూల అధికారిగా ఆయనపై ముద్ర ఉంది. మాదిరెడ్డి ప్రతాప్ కానీ.. హరీష్ కుమార్ గుప్తా కానీ డిజిపిగా ఎంపిక అయ్యే అవకాశం కనిపిస్తోంది.

# తెలంగాణలో ఎన్డీయే... ఎంట్రీ..?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
పాత నినాదాన్ని తెరపైకి తీసుకొస్తున్నారా? మళ్లీ చంద్రబాబు పేరు ప్రస్తావించడం దేనికి సంకేతం? తెలంగాణలో ఎన్డీఏ కూటమి బలపడుతుందని ఆయన భావిస్తున్నారా? ఏపీలో చంద్రబాబు గెలుపునకు కూటమి కారణమని ఆయన ఎందుకు అన్నారు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఏదైనా వ్యూహం లేకుండా కెసిఆర్ అలా మాట్లాడరు. పైగా తెలంగాణలో చంద్రబాబు రాజకీయం చేయడం లేదు. అటువంటి చంద్రబాబు ప్రస్తావన కెసిఆర్ తీసుకొచ్చారంటే తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం మాత్రం ఉంది. తాను ఒంటరిగా అధికారంలోకి వస్తానని చెప్పారు. అదే సమయంలో చంద్రబాబు కూటమి కట్టడం ద్వారా అధికారంలోకి వచ్చారని చెప్పారు. దీని వెనకే అసలు అనుమానం కలుగుతోంది. కెసిఆర్ పదేపదే చంద్రబాబు ప్రస్తావన ఎందుకు తీసుకొస్తున్నారు అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. తెలంగాణలో చంద్రబాబు రాజకీయాలు చేయడం లేదు. కనీసం తన పార్టీ అధ్యక్షుడిని కూడా నియమించలేదు. మరి ఎందుకు కేసీఆర్ చంద్రబాబు జపం చేస్తున్నారు? ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న కూడా ఇదే. అయితే కెసిఆర్లో ఒక భయం కనిపిస్తోంది. తెలంగాణలోనూ ఎన్డీఏ యాక్టివ్ అవుతుందన్న ఆందోళన ఆయనలో ఉంది. ఏపీలో కూటమి ప్రస్తావన తీసుకొచ్చారు అంటే.. రేపు తెలంగాణలో అదే కూటమి వస్తే తన పరిస్థితి ఏంటనేది ఆయన ఆందోళనగా తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో ఎన్డీఏ కూటమి ఏర్పడుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే ఈ కూటమిలోకి కెసిఆర్ ఎంట్రీ ఉండదు. దానికి కారణం చంద్రబాబు. అందుకే ఆయన ఒక గట్టు కటుకుంటున్నారు. ముందుగానే కారణాలను అన్వేషిస్తున్నారు. కెసిఆర్ ది ఉద్యమ పార్టీ. తెలంగాణఉద్యమం ఆ పార్టీకి రక్షణ కవచంలా పనిచేసింది. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల మద్దతు ఆ పార్టీకి ఉండేది. అయితే స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత.. కెసిఆర్ పాలన చూసిన తర్వాత తెలంగాణ ఓటర్ల ప్రాధాన్యతలు మారిపోయాయి. ఫలితంగా బిఆర్ఎస్ ఓటు బ్యాంకు తగ్గిపోతూ వచ్చింది. చివరకు పార్లమెంట్ ఎన్నికల నాటికి అది డిపాజిట్లు కోల్పోయే పరిస్థితికి చేరింది. బలంగా ఉన్నారనుకున్న ఉత్తర తెలంగాణలో దారుణ పరిస్థితి ఎదురయింది. బలంగా లేని దక్షిణ తెలంగాణలో పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇలాంటి సమయంలో ఎన్డీఏ కూటమి ఏర్పడితే మాత్రం ఆ రెండు ప్రాంతాల్లో పట్టు సాధించడం ఖాయం. కెసిఆర్ లో కూడా అదే భయం కనిపిస్తోంది. దానిని గుర్తించి కెసిఆర్ చంద్రబాబు పేరు పదేపదే ప్రస్తావిస్తున్నట్లు తెలుస్తోంది.

తాను ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వస్తానని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీని అలెర్ట్ చేశారు. ఏపీలో ఎన్డీఏ కూటమి సక్సెస్ అయింది. తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తే కాంగ్రెస్ పార్టీతో జత కలిసేందుకు చంద్రబాబు హింట్ ఇచ్చినట్లు అయింది. ఇప్పటికే చెన్నై వేదికగా డీ లిమిటేషన్ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీతో పాలుపంచుకున్నారు కేటీ ఆర్. తద్వారా వచ్చే ఎన్నికల నాటికి కాం గ్రెస్ పార్టీని ఒక ఆప్షన్‌గా ఎంచుకున్నారు. సో ఆడవారి మాటలకు అర్థాలు వేరులే అన్నట్టు.. కెసిఆర్ చంద్రబాబుపై కామెంట్స్ కూడా అలానే ఉన్నాయి.



# భారీగా పెరుగుతున్న జీవన ప్రమాణాలు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :
పెరుగుతున్న టెక్నాలజీతోపాటు.. జీవన ప్రమాణాలు కూడా పెరుగుతున్నాయి. మరోవైపు కంపెనీలు కూడా ఉద్యోగులకు మంచి వేతనాలే ఇస్తున్నాయి. కూలి రేట్లు కూడా భారీగానే పెరిగాయి. ఈ నేపథ్యంలో జీవన ప్రమాణం పెరుగుతోంది. భారతదేశంలో జీవన వ్యయం(లివింగ్ కాస్ట్) పెరుగుతోంది. అత్యాధునిక సౌకర్యాలు, నిత్యావసర వస్తువుల ధర పెరుగుదల, అద్దెలు, పెట్రోల్ ధరలు, రవాణా చార్జీలు.. ఇలా చెప్పుకుంటూ పోతే.. ప్రతీ ధర పెరిగింది. మరోవైపు వేతనాలు కూడా పెరిగియి. దీంతో మనుషుల జీవన ప్రమాణం కూడా గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లో ఎక్కువగా ఉంటుంది. లివింగ్ కాస్ట్ ఎక్కువగా ఉన్న నగరాలు సాధారణంగా మెట్రోపాలిటన్ నగరాలు, ఆర్థిక కేంద్రాలుగా పరిగణించబడతాయి. ఇవి గృహ ఖర్చులు, రవాణా, ఆహారం, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాల ఆధారంగా నిర్ణయించబడతాయి. దేశంలో లివింగ్ కాస్ట్ ఎక్కువగా ఉన్న కొన్ని ప్రధాన నగరాలు ఇక్కడ ఉన్నాయి.

ముంబై
భారతదేశ ఆర్థిక రాజధానిగా పిలవబడే ముంబైలో గహ ఖర్చులు (రెంట్, రియల్ ఎస్టేట్ ధరలు) చాలా ఎక్కువ. ఇక్కడ జీవనశైలి, రవాణా, వినోద ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయి. ఇది దేశంలోనే అత్యంత ఖరీదైన నగరంగా పరిగణించబడుతుంది.

న్యూ ఢిల్లీ
రాజధాని నగరంగా, ఢిల్లీలో గృహ ఖర్చులు, రవాణా, మరియు జీవన సౌకర్యాలు ఖరీదైనవి. ఇక్కడ అధునాతన సౌకర్యాలు, విద్యా సంస్థలు, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటం వల్ల జీవన వ్యయం పెరుగుతుంది.

బెంగళూరు
ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందిన బెంగళూరులో గత కొన్నేళ్లలో జీవన వ్యయం గణనీయంగా పెరిగింది. అద్దెలు, రవాణా, ఆహార ఖర్చులు ఇక్కడ ఎక్కువగా ఉంటాయి, ముఖ్యంగా ఐటీ ప్రాంతాలైన వైట్‌ఫీల్డ్, కోరమంగళలలో జీవన ప్రమాణం చాలా ఎక్కువ.

చెన్నై
దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాల్లో ఒకటైన చెన్నైలో గృహ ఖర్చులు, జీవన సౌకర్యాలు సాపేక్షంగా ఎక్కువ. ఇది వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా ఉండటం వల్ల ఖర్చులు పెరుగుతాయి.

హైదరాబాద్
ఐటీ, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్‌లో జీవన వ్యయం ఇటీవలి సంవత్సరాల్లో పెరిగింది. హైటెక్ సిటీ, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో అద్దెలు, జీవన ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి.

పూణే
విద్యా, ఐటీ, మరియు తయారీ రంగాలకు కేంద్రంగా ఉన్న పూణేలో జీవన వ్యయం క్రమంగా పెరుగుతోంది. ఇక్కడ అద్దెలు, రవాణా, జీవనశైలి ఖర్చులు గణనీయంగా ఉంటాయి. కోల్‌కతా
తూర్పు భారతదేశంలోని ప్రధాన నగరమైన కోల్‌కతాలో జీవన వ్యయం ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే కొంత తక్కువ అయినప్పటికీ, ఇటీవలి అభివృద్ధి వల్ల ఖర్చులు పెరుగుతున్నాయి.

## ఇఫ్తార్ పార్టీ నిధులను ముస్లిమ్ మైనారిటీ యువత ఉపాధి కల్పనకు వినియోగించాలి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
సుమారు దశాబ్దం తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముస్లిం మైనారిటీలు బీఆర్ఎస్ వైపు కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గుచూపడం అని స్పష్టంగా తెలుస్తుంది! ఈ విషయంలో, వివిధ కార్యకర్త సంస్థలు, పౌర సంఘాలతో సహా ముస్లిం నాయకులు కూడా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంతో ముస్లిం మైనారిటీల సమస్యలను గతంలో మాదిరిగా కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచవద్దని మాట్లాడారు. "దీని దృఅష్ట్యా, కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో దీనిని చేర్చడానికి స్పష్టమైన గణనీయమైన ప్రయత్నాలు జరిగాయి, దీనిలో "ఎంపీజే తెలంగాణ" ఇతర సామాజిక, పౌర సంఘాలతో కలుపుకుని ఫాసిస్ట్ శక్తులను ఓడించడం, వక్ఫ్ ఆస్తులను రక్షించడానికి, వక్ఫ్ బోర్డుకు "చట్టపరమైన అధికారాలు" ఇవ్వాలనే దీర్ఘకాల డిమాండ్‌ను కూడా చేర్చింది. ఇది ఈ సమయంలో ముఖ్యమైన అవసరం కూడా. "అదేవిధంగా, ఇమామ్‌లు, ముఅజ్జిన్‌లకు గౌరవ వేతనం సకాలంలో పంపిణీని "గ్రీన్ ఛానల్" ద్వారా నిర్ధారించాలి! నిరుద్యోగ యువతకు "చిన్న తరహా" పరిశ్రమలు, కుటీర పరిశ్రమలను స్థాపించడంలో ముస్లిం పురుషులు, మహిళలకు సబ్సిడీతో పాటు వడ్డీ లేని ఆర్థిక సహాయం అందించాలి. తద్వారా వారు తమ ఆర్థిక సమస్యలలో స్వయం సమృద్ధి సాధించగలరు. స్కాలర్‌షిప్‌లు పొందడంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి విద్యార్థులకు విదేశీ స్కాలర్‌షిప్ నిధులను "సింగిల్ విండో" పద్ధతిలో విడుదల చేయాలి. ముస్లిం మైనారిటీలకు సింగిల్-బెడ్‌రూమ్, డబుల్-బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపును జనాభా నిష్పత్తికి అనుగుణంగా నిర్ధారించాలి! ఇప్పుడు వచ్చిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ మైనారిటీలకు పెద్దగా భరోసా ఇవ్వడంలేదు. ఇంకా దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న ముస్లింలకు ఎటువంటి ఉపశమనం కలిగించదు. "బడ్జెట్ విషయానికొస్తే, ఇది సంఖ్యల ఆట. నిజమైన కొలమానం ఏమిటంటే పేద మహిళ తన వంటగదిలో సంతోషంగా ఉండాలి. పొలాల్లో పనిచేసే రైతు సంతోషంగా ఉండాలి. మన నాయకులు తరచుగా ప్రస్తావించే భద్రత హామీల గురించి మాట్లాడే "మాయాజాలం" లెక్క ఇది. అయితే ఆకలితో అలమటించే కడుపు భద్రత, హామీలను అడగదు. అది రొట్టెను అడుగుతుంది. చెప్పవచ్చేదేమంటే "ఇఫ్తార్ పార్టీ" కోసం కేటాయించిన బడ్జెట్‌ను ముస్లిం మైనారిటీల పునరావాస పనుల కోసం ప్రణాళికా బద్ధంగా ఖర్చు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మా అభ్యర్థన. గత 2024 సంవత్సరంతో పోలిస్తే ఈ ఇఫ్తార్ విందుకు దాదాపు డెబ్బై కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా. ఇది చాలా పెద్ద మొత్తం. ప్రజలు భోజనం కోసం కష్టపడి, నిరంతరం ఆర్థిక మాంద్యంతో బాధపడుతున్నప్పుడు, ఒకే రోజు ఒకే కార్యక్రమానికి ఇంత ఖర్చు చేయడం ఏ విధంగానూ న్యాయం కాదు. ప్రత్యేక తెలంగాణ స్థాపనలో, గత సంవత్సరం 2023-24 అసెంబ్లీ ఎన్నికలలో కూడా ముఖ్యమైన పాత్ర పోషించిన సామాజిక, సంక్షేమ సంస్థ ఎంపీజే తెలంగాణ, ప్రజా అవగాహన ప్రచారం ద్వారా సారూప్యత కలిగిన కార్యకర్తలు, పౌర సమాజాలతో చేతులు కలిపి "జాగో తెలంగాణ" పేరుతో కీలక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంలో, గౌరవనీయుల్కైన శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదిత ఇఫ్తార్ విందును రద్దు చేయాలని, మైనారిటీలకు సముచిత చర్యలు, వ్యవస్థాపరమైన మార్పులను చేపట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము! ముస్లింలు ఈ బాహ్య, ఆడంబరమైన కార్యక్రమాలతో చాలా విసిగిపోయారు, టోపీ ధరించడం, ఇఫ్తార్ సమయంలో ఖర్జూరం తినడం, ప్రార్థన చేయడం ద్వారా ముస్లిం సమస్యల మౌలిక స్వరూపాన్ని మార్చజాలవు! ముఖ్యమంత్రి దీనిని తీవ్రంగా పరిగణిస్తారని ఆశిస్తున్నాము.



**-ముహమ్మద్ అబ్దుల్ అజీజ్, మూఃవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ తెలంగాణ (ఎంపీజే), రాష్ట్ర అధ్యక్షుడు**

## 100 మందికి 105 ఫోన్లు...

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణలో మొబైల్ వినియోగదారులు ఉన్న జనాభా కంటే ఎక్కువ ఉన్నట్టు ట్రాయ్ ఓ నివేదిక విడుదల చేసింది. సెప్టెంబర్ వరకు ఉన్న డేటా ప్రకారం తెలంగాణలో టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య 4.19 కోట్లు. ఇందులో మొబైల్ వినియోగదారులు 4.4 కోట్ల మంది, ల్యాండ్‌లైన్ వినియోగదారుల 15.25 లక్షల మంది ఉన్నారు. రాష్ట్ర వైర్‌లెస్ టెలీ డెన్సిటీ 105.32 శాతం అంటే ప్రతి 100 మందికి 105కిపైగా మొబైల్ ఫోన్లు ఉన్నట్టు నివేదికలో తేలింది. ఈ డెన్సిటీలో గోవా టాప్‌లో ఉంటే తర్వాత స్థానం కేరళది. అనంతరం హర్యానా మూడో స్థానం ఉంది. తెలంగాణ నాల్గో స్థానంలో ఉంది. టాప్‌లో ఉన్న గోవాలో ప్రతి వంద మందికి 152 ఫోన్‌లు కలిగి ఉన్నారు. కేరళ-115, హర్యానా 114 శాతం ఉందన్నమాట. డిజిటల్ కనెక్టివిటీలో తెలంగాణకు ఇదో మైలురాయిగా చెప్పవచ్చు. ప్రస్తుతం జాతీయ సగటు 82 శాతమే ఉంటే తెలంగాణ వంద దాటిపోయింది. ఇది తెలంగాణ వ్యాప్తంగా డిజిటల్ సదుపాయాలు ఏ స్థాయిలో విస్తరిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. టెలిఫోన్ వినియోగంలో గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. గ్రామాల్లో 39 శాతం ఉంటే... పట్టణాల్లో 60 శాతంపైగా ఉంది. మొబైల్ ఫోన్ల వినియోగంలో గ్రామాల్లో 41శాతం ఉంటే... పట్టణాల్లో 59శాతంగా ఉంది. ల్యాండ్‌లైన్ ఫోన్‌లను గ్రామాలల్లో కేవలం నాలుగు శాతం మందే వాడుతుంటే పట్టణాల్లో పట్టణాల్లో 96 మంది యూజ్ చేస్తున్నారు.

# గుడిసెలు వేసుకున్న నిరుపేద ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :

నిరుపేదల పక్షాన పోరాటం చేసే సిపిఎం పార్టీ. గత కొన్ని సంవత్సరాల నుండి గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు మౌలిక సదుపాయాల వసతులు కల్పించాలని సోమ వారం గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కార్యాల యం ముందు సిపిఎం పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు,ఈ నిరసన కార్యక్రమం సిపిఎం పా ర్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు, కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్,ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సింగారపు బాబు, మహమ్మద్ బషీర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ లోని ఎన్నో ఏండ్లగా నిరుపేదలైన ప్రజలు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటు న్నారు ఎన్ని ప్రభుత్వాలు మారిన వారికి ఇంటి పట్టాలు, మరియు పర్మినెంట్ ఇంటి నెంబర్లు కానీ ఏ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు గాని అధి కారులు గానీ ఇంటి నంబర్లు ఇవ్వక కాల యాపన చేస్తున్నారని అందుకు గుడిసె వాసు లతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ధ ర్నా చేపట్టమని తెలిపారు గుడిసె వాసులకు హోల్డర్ నెంబర్ తీసేసి ఓనర్ షిప్ నెంబర్ ఇవ్వాలి వ్యక్తిగతంగా యజమాని పేరుతో ఇంటి పన్నులు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు




తెలిపారు సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు లేక ఉన్న కాలనీలు ఎంహెచ్ నగర్ మెయిన్ రోడ్డు సమస్య పరిష్కరించాలి. మరియు ఏకశిలా నగర్,ఎన్ పిఅర్ నగర్, రఘునాథ్ నగర్,లో, ఓరుగంటి సారంగపాణి నగర్, కారల్ మార్క్స్ నగర్‌లలో రోడ్డు డ్రైనేజీ మంచినీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మేకల లింగయ్య, అంబాల రవీందర్, కుమార్, మంద యాకయ్య,పూలమ్మ,మార్తా, లచ్చమ్మ, సు జాత, శేఖర్, నగేష్, మనోహర్, సుకన్య, శారద, బుల్లోజు రమేష్, శ్రీనివాస్, గున్నాల ప్రభాకర్, విజయ, జహీద, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల పరీక్షకు 99.9శాతం మంది విద్యార్థులు హాజరు

- జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి

పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :

జిల్లాలో నేడు జరిగిన ఆంగ్ల పరీక్షకు 99.9శాతం మంది విద్యార్థులు హాజర య్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు.ఆంగ్ల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 18 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 5 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 2 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 4 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఆంగ్ల పరీక్షకు 7384 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7377 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.9శాతం హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆవిష్కరణ అవార్డు పొందిన రైతుకు ప్రత్యేక అభినందనలు..




- అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు :

ఆవిష్కర్తగా జాతీయస్థాయి సంస్థ నుంచి అవార్డు పొందిన రైతు మల్లారెడ్డి ను అదనపు కలెక్టర్ డి.వేణు అభినందించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు ఆవిష్కరిత ఎర్రం మల్లారెడ్డిని కలిశారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామా నికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రం సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం, ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వారి దిగుబడులు సాధించిన నేపథ్య ంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్‌గా ఎంపిక చేసి అవార్డు అందించడం జరిగింది..ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత రైతును అభినందించి, ఆధునిక పద్ధతులను ఇతర రైతుల కూడా పాటించి అధిక దిగబడులు సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబం ధిత రైతు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

- పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా

పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :

పదొన్నతి ద్వారా మరింత భాధ్యత పెరుగుతుందని సీపీ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఏఎస్ఐ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిశోరే ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదో న్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు త్వరగా పరిష్కరించాలి



హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :

వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్ర మాన్ని జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ నిర్వ హించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్య లను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్న తాధికారులు స్వీకరించారు. జిల్లాలోని పలు మండలా లకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 120 అర్జీల ను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్‌లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులతో పాటు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## నా ఊపిరి ఉన్నంత వరకు ధర్మపురిలోనె ఉంటా

- ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం- తెలంగాణ ముచ్చట్లు :

నా ఊపిరి ఉన్నంతకాలం ధర్మపురిలో ఉంటానని ప్రభు త్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అ న్నారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీ కరణను చట్ట సభల్లో ఆమోదించిన సందర్భ ంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్తిపాక నుండి రాజా రాంపల్లి ఎస్సార్ గార్డెన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించగ, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. అనంతరం రాజారాం పల్లిలోని ఎస్సార్ గార్డెన్‌లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంపు, ఎ స్సీ వర్గకరణను చట్ట సభల్లో ఆమోదించిన సంధర్భం గా సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ నాయకులకు,రాష్ట్ర మం త్రులకు ఏర్పాటు చేసిన కృతజ్ఞతాభినందన సభలో ము ఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంపు, ఎస్సీ వర్గకర ణను చట్ట సభల్లో ఆమోదించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,గత 30 సంవత్సరాలుగా ఎస్సి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను ఏర్పాటు చేసి పోరాటం చేయడం జరిగిందని,అట్టి వర్గీకరణను సాధ్యం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభల్లో ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని,అదే విధంగా బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే విధంగా బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించడం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే అని,150 కుటుం బాలకు ఒక్కో అధికారి చొప్పున కేటాయించి సిఎం రేవంత్ రెడ్డి పక్కగా సర్వే చేయించేయించడం జరిగిం దని,30 సంవత్సరాల దళిత సోదరుల కల ఎస్సి వర్గీకరణను చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దళిత సోదరులకు అండగా ఉంటుందని చెప్పడం జరిగిందని,తాను ఓడిన గెలిచిన ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉన్నానని,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భిక్ష కారణంగానే



ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ను అయి ఈ రోజు అసెంబ్లీలో మాట్లడగలుగుతున్న అని అసెంబ్లీలో చెప్పినప్పుడు సిఎం రేవంత్ రెడ్డి నన్ను అభినందించడం జరిగిందని, దళితులు పడుతున్న కష్టాలు నాకు తెలుసని అందుకే మాదిగ ఉప కులాల వర్గీకరణపై అసెంబ్లీలో 30 నుండి 35 నిమిషాలు మాట్లాడగలిగానని,చేవెళ్లలో ఏర్పాటు చేసిన ఎస్సి,ఎస్టీ డిక్లరేషన్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎస్సి వర్గీకరణకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించడం జరిగిందని,అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం వర్దీకరణ అంశంపైన అందరి అభిప్రాయాలను తీసుకొని నిర్ణయానికి రావడం జరిగిం దని,నేనే రాజు,నేనే మంత్రి,అన్ని మేమే అని 10 సంవ త్సరాలు రాజ్యం ఏలిన గత బి.ఆర్.ఎస్ పాలకులు ఎందుకు ఎస్సి వర్గీకరణను చెయ్యలేదో సమాధానం చెప్పాలని,ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి నేను ఎల్లవేళలా కట్టుబడి ఉన్నానని,పలు గ్రాంట్ల ద్వారా గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న చెగ్యాం ముంపు బాధితులకు 18 కోట్ల రూపాయల పరిహారాన్ని అందిం చడం,తిరిగి పునఃప్రారంభం సాధ్యం కాదు అన్న ధర్మపురిలోని నైట్ కాలేజ్ ను తిరిగి పునఃప్రారంభం చేసుకోవడం,ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఏర్పాటు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని,ఇంత పెద్ద ఎత్తున ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో శాంతిదూత అవార్డుల ప్రధానం

వరంగల్, తెలంగాణముచ్చట్లు :

వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ, ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ వడ్డేపల్లిలోని జిఎంఆర్ బృందావన్ లాన్‌లో శాంతి దూత లుగా ఎంపీక చేసిన ముగ్గురికి అవార్డులు ప్రధానం చేశారు. వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ, ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పగడాల సరళ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శాంతి దూతలుగా ఎంపికైన ప్రముఖ వైద్యులు డాక్టర్ టి.వి.రమణాకర్, నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్లు ఆచార్య సైదులు, ఆచార్య సుబ్రహ్మణ్యంలకు ఈ అవా ర్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ బృందావన్ అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిజి .స్వర్ణకుమార్ కోశాధికారి డి.నవీన్ కుమార్ మరియు కమిటీ సభ్యులతో పాటు వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ కమిటీ అధ్యక్షురాలు పొన్నా ల సంయుక్త, సభ్యులు ఆచార్య విజయబాబు, ఆచార్య వెల్దండండి రవి కుమార్, కాజీపేట పురుషోత్తం,విష్ణువర్ధన్, మండల పరిశు రాములు, ఎ. చంద్రమౌళి, పొన్నాల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. సహకార సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు తాడ్వాయి పాలకవర్గం హెచ్చరిక

**తాడ్వాయి:**

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిరాధార ఫిర్యాదులతో అధి.కారులను తప్పుదోవ పట్టించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వచ్చే అవకాశముందని పాలకవర్గం హెచ్చరించింది.ఈ మేరకు సోమ వారం పాలకవర్గ సభ్యులు సంయుక్తంగా తాడ్వాయి మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాల యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఇందారపు లాల య్యతోపాటు మరి కొందరు వ్యక్తులు కావాలనే సహకార సంఘంపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ, అధికారులకు తప్పుడు ఫిర్యాదులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై గతంలోనే వివరణ ఇచ్చామని, విచారణకూ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## సాంకేతిక లోపాలే కారణమా.?

మొదటిపేజీ తరువాయి

మండలం దేవన్నపేట వద్ద పంప్ హౌజ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఏళ్ల తరబడి ఆగుతూ సాగుతూ వచ్చిన పనులు ఎట్టకేలకు చివరి దశకు ఉన్నాయి. ఈ పంప్ హౌజ్ వద్ద రెండు షాఫ్ట్ లు నిర్మించారు. అందులో ఒక దాంట్లో వాటర్ స్టోరేజీ చేసి, రెండో దాని నుంచి మూడు మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు పంప్ హౌజ్, సర్జ్ పూల్ వర్క్స్ కంప్లీట్ అయ్యాయి.భూగర్భ జలాలు ఎండుతుండటం, వేసవి ప్రభావం వల్ల జనగామ జిల్లాలో చాలావరకు పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్ట్ థర్డ్ ఫేజ్‌లోని దేవన్నపేట పంప్ హౌజ్ వద్ద పనులు పూర్తయిన ఒక మోటార్ నైనా ప్రారంభించాలని నిర్ణయించుకుంది రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో వచ్చి, స్థానిక స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇతర నేతలతో కలిసి పంప్ హౌజ్‌లో మోటార్‌ను ప్రారంభించేందుకు ప్రయత్నం చేశారు. కానీ సాంకేతిక లోపం కారణంగా మోటార్ ఆన్ కాలేదు. దీంతో మంగళ వారం సాయంత్రం ఐదు గంటల సుమారులో దేవన్నపేట పంప్ హౌజ్ వద్దకు చేరుకున్న మంత్రులు.. అక్కడే చాలాసేపు చూశారు. ఎంతకూ మోటార్లు ఆన్ కాకపో వడంతో ఎలాగైనా మోటార్లు ఆన్ చేశాకే వరంగల్ నుంచి వెళ్తామంటూ మంత్రులు హనుమకొండలోని నిట్ గెస్ట్ హౌజ్‌కు చేరుకున్నారు. అర్ధరాత్రి వరకు వేచి చూసి, మరోసారి పంప్ హౌజ్‌ను విజిట్ చేశారు. కానీ ఫలితం లేకపోవడంతో అర్ధరాత్రి అక్కడి నుంచి వెను దిరిగి హైదరాబాద్‌కు ప్రయాణమయ్యారు.దేవాదుల పం ప్ హౌజ్‌ను స్కాడా సిస్టంలో ఏర్పాటు చేస్తున్నారు. మోటార్లు, పంపింగ్ వ్యవస్థకు లింకప్‌గా ఉండే ఈ స్కాడా సిస్టం ఎప్పటికప్పుడు నీటి ప్రవాహం, మోటార్ల పనితీరును అబ్జర్వ్ చేస్తుంది. అందులో ఏమైనా లోపాలు తలెత్తితే వెంటనే ఈ స్కాడా సిస్టం సంకేతాలు ఇస్తుంది. ఫలితంగా రూ.కోట్లు విలువ చేసే మోటార్లకు నష్టం వాటిల్లే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది.కాగా ఈ స్కాడా సిస్టంలో సాంకేతిక లోపాలు తలెత్తడం వల్లే దేవాదుల మోటార్లు ఆన్ కావడం లేదు. దీంతో కాంట్రాక్ట్ సంస్థ మోటార్లను తెప్పించి, ఆస్ట్రియా దేశం నుంచి ప్రత్యేకంగా టెక్నికల్ టీమ్‌ను కూడా రప్పించింది. దీంతో దాదాపు 14 మందితో కూడిన ఆ టెక్నికల్ టీమ్ సాంకేతిక లోపాన్ని సవరించేందుకు ప్రయత్నాలు చేస్తోం ది. ఇప్పటికే దాదాపు ఐదు రోజులుగా శ్రమిస్తుం డగా.. ఒకట్రెండు రోజుల్లో సమస్య పరిష్కారమవు తుందని అక్కడి సిబ్బంది చెబుతున్నారు.ఓ వైపు పంటలు ఎండు తుండగా, దేవాదుల పంపులను ఆన్ కాకపోవడం వల్ల రాష్ట్ర సర్కారు చిక్కుల్లో పడినట్లయ్యింది. ఈ మేరకు దేవన్నపేట పంప్ హౌజ్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టి, సమస్యను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు మంత్రులు కూడా వాకబు చేస్తున్నారు. ఈ మేరకు ఒకట్రెండు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేస్తామని చెబుతున్నారు. మరి ఈసారైనా పంపులు ఆన్ అవుతాయో లేదా మొన్నటిలాగే మొరాయిస్తాయో చూడాలి.

## బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

మొగుళ్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు :

బెట్టింగ్స్ కు ఆకర్షతులై డబ్బులు నష్టపోయి జీవితాలను సర్వం నాశనం చేసుకోవద్దని మొగుళ్లపల్లి ఎస్సై బొరగల అశోక్ అన్నారు. ఐపిఎల్ క్రికెట్ సీజన్ ప్రారంబమైన నేపథ్యంలో. మండలంలోని యువతకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ. తల్లిదండ్రులు, తమ కష్టార్జితాన్ని కన్న బిడ్డలు, బెట్టింగుల రూపంలో. డబ్బులను దోపిడీ దొంగలపాలు చేసి చివరకు తమ ప్రాణాలను తీసుకుంటున్నారని. పిల్లల్లో ఏదైనా మార్పులు గమనించినట్లయితే తల్లిదండ్రులు, పెద్దలు, వెంటనే తగిన చర్యలు తీసుకొని బెట్టింగులకు పాల్పడకుండా వారి ప్రవర్తనలో మార్పు తేవడానికి ప్రయత్నం చేసి వారిని సరియైన దారిలోకి తేవాలని అన్నారు. బెట్టింగులకు పాల్పడే వారిపైనా ప్రత్యేక నిఘా ఉంచామని బెట్టింగులకు పాల్పడి కోలుకొని విదంగా ఆస్థి నష్టం జరిగి చివరికి ఆత్మహత్య చేసుకుని మీ కుటుంబాలను రోడ్డున పడేయద్దని ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే మాకు సమాచారం ఇవ్వాలని మొగుళ్లపల్లి ఎస్సై బి అశోక్ మండల ప్రజలను కోరారు.

## డ్రైవర్ ఖర్చులకనుకూలంగా
# టెండర్లు వేయాలి

**భూపాలపల్లిటౌన్, తెంగాణ ముచ్చట్లు :**



కాకతీయఖనిటిప్పర్స్ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లిడివిజన్ నుండి టిప్పర్ల ద్వారా ట్రాన్స్పోర్ట్ చేయబడుకోల్ కాంట్రాక్టర్లు డ్రైవర్,లారీ డ్రైవర్లకు ఖర్చులకు అనుకూలంగా టెండర్లువేయాలనికాకతీయ కనెక్ట్ టిప్ప ర్స్ అసోసియేషన్ నాయకులుపుట్టరవీందర్, సబ్బని వెంకటేశ్వర్లు తెలిపా రు.ఈ మేరకువారు. ప్రకటనవిడుదల చేశారు. కాకతీయఖనిడివిజన్ నుండి ట్రాన్స్పోర్ట్ చేయబడే బొగ్గుఉప్పల్ రైల్వేసైడింగ్‌కి కానీ, రాగాపూర్ రైల్వే సైడ్ గాని లేదా, గోదావరిఖని సిఎస్పీల కు గానిపాసింగ్ లోడుగుమాత్రమే ఆలోచి ంచి 14 టైర్లలారీలు, లేదా 16టైర్ల లారీలకు కానీ ఫైనాన్స్ కుడ్రైవర్జీతాల కు,ఇతర ఖర్చులకు అను గుణంగా టెండర్లువేయాలాన్నారు.అలా కాకుండా కాంట్రాక్టర్లు డ్రైవర్ల లాభం కొరకు ఆలోచించకుండా,కాంట్రాక్టర్‌గాని లారీ ఓనర్స్ బ్రతికే విధం గామా అసోసియేషన్ నుండిఏ ట్రాన్స్పోర్ట్ అయినామా వాహనాలు70శాతం పెట్టుకొనవలని,లేనిచోఅట్టి ట్రాన్స్పోర్ట్ నుమేము స్థానికంగా భూములు కోల్పోయి, ప్రత్యామ్నాయంగాబ్రతికే తమఉపాధి గురించి లారీలు కొనుక్కొని అసోసియేషన్ పెట్టుకున్నతాముఎట్టి పరిస్థితుల్లో అసోసి యేషన్ చెప్పినడి మాండరాకుంటేఅట్టి ట్రాన్స్పోర్ట్ నుఎట్టి పరిస్థితులలో నడవనీయమని వారు తెలిపారు.

# వాహన కాలుష్యంపై అవగాహన



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

సైకిళ్లపై దేశ పర్యటన. వాహన కాలుష్యంపై అవగాహన కల్పించేందుకు కొత్తగూడెం యువకులు పండు రాథోడ్, రాజు సైకిళ్లపై దేశ పర్యటనకు బయలుదేరారు. ఖమ్మం నుండి బయలుదేరి సోమవారం ఉదయం వరంగ ల్లోని కిలా వరంగల్ కోట, శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకుని, హనుమ కొండ లోని ప్రముఖ చారిత్రాత్మకమైన వేయి స్తంభాల గుడికి చేరుకున్న యువకులకు ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్, బ్రహ్మశ్రీ శ్రీ నాగిళ్ల వేణు శర్మ ఈ ఇరువురు కలిసి యువకులను సన్మానించడం జరిగిం ది. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలోని నేటి యువతరానికి ఇలాంటి యువకులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని... ఈ యువకులు దేశంలోని ప్రముఖ చారిత్రాత్మకమైన కట్టడా లను దర్శించుకుంటూ... ఆలయ విశేషాలను తెలుసుకుంటూ, దేవాలయా లకు వచ్చేటువంటి భక్తులకు కాలుష్య నివారణకు తీసుకో వాల్సినటువంటి సూచనలను తెలియజేస్తూ ముందుకు వెళ్లడం అభినం దనీయమన్నారు. ఈ యువకులకు దేశంపై, దేశంలో ఉన్నటువంటి ప్రజలపై ఉన్నటువంటి ప్రేమ చాలా గొప్పదని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ నాగిళ్ల వేణు శర్మ యువకులకు భోజన వసతి తో పాటు ప్రయాణంలో వేసుకోవడానికి బట్టలు, పండ్లు, మంచినీటిని అందించడం జరిగింది. మీడియా ద్వారా యువకుల పర్యటనకు సంబంధించిన విషయం తెలు సుకున్న ప్రజలు వీరికి స్వాగతం పలుకుతూ కనీస అవసరాలను తీర్చే బాధ్యతను ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని నాగిళ్ల వేణు శర్మ కోరారు.

## ప్రజల అర్జీలను పరిష్కరించడమే
# లక్ష్యంగా ప్రజావాణి




**మొగుళ్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**

మండలంలోని వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించడమే లక్ష్యంగా. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇచ్చిన పిలుపు మేరకు. సోమవారం జయశంకర్ భూపాల పల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మొగుళ్ళ పల్లి తహసీల్దార్ జాలీ సునీత తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన 2 అర్జీలను స్వీకరిం చినట్లు సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖ అధికా రులకు ఆదేశాలు జారీ చేసినట్లు తహసిల్దార్ సునీత తెలిపారు.ఔ

# బోయిన్‌పల్లిలో చోరీ

**హైదరాబాద్, మార్చి 24, (న్యూస్ 10) :**

నెల క్రితం తన తల్లి మృతి చెందడంతో స్వగ్రామానికి కార్యక్రమాల నిమిత్తం వెళ్లిన అంజిరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగిన ఘటన బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బోయిన్ పల్లి లోని సంచారపురి కాలనీలో నివాసం ఉంటున్న అంజిరెడ్డి ఇంట్లో తాళాలు పగలగొట్టిన దుండ గుడు బీరువాలో ఉన్న 24 తులాల బంగారంతోపాటు, ఒక కిలో వెండి ఆభరణాలు, 12 నగదు అపహరించుకొని పరారయ్యాడు. ఈనెల 17వ తేదీన మెదక్ లోని చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లినట్లు ఇంటి యజమాని అంజిరెడ్డి తెలిపారు. ఈరోజు ఉదయం ఇంట్లో అద్దెకు ఉంటున్న వారు ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గమనించి తనకు సమాచారం అందించారని తెలిపారు. ఇంటికి వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న విలువైన బంగారు ఆభరణాలతో పాటు నగదు అపహరణకు గురైందని గుర్తించి పోలీసులకు అంజిరెడ్డి సమాచారం అందించారు.

# కేసీఆర్‌పై అసత్య ఆరోపణలు చేసిన బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలి

- కాకతీయ యూనిర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్వీ నాయకులు
- బండి సంజయ్ బుద్ధి మార్చుకో...
- బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్




**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

:తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఉద్యమనేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చం ద్రశేఖర్ రావుపై అనుచిత వ్యాఖ్యలు, అసత్య ఆరోపణలు చేసిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ కాకతీయ విశ్వ విద్యాలయ విభాగం డిమాండ్ చేసింది. బండి సంజయ్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై తప్పుడు ఆరోపణలు చేసిన నేపథ్యంలో సోమవారం రోజున బీఆర్ఎస్వీ కాకతీయ విశ్వ విద్యాలయ విభాగం విద్యార్థులు స్థానిక కాకతీ య యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేయూ అధ్యక్షులు భైరపాక ప్రశాంత్, బీఆర్ఎ స్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, యువజన రాష్ట్ర నాయకులు కత్తెరపల్లి దామోదర్, ఇంచార్జి జెట్టి రాజేందర్ మాట్లా డుతూ...బండి సంజయ్ కేంద్ర మంత్రిలా ప్రవర్తించడం లేదని, వారు మాట్లాడుతున్న మాటలు వారి దిగజారుడు తనానికి నిదర్శనం లా ఉందని విమర్శించారు. మాజీ ముఖ్య మం త్రిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ కేసీఆర్ స్థాయిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నా రని, సూ ర్యుడి లాంటి కేసీఆర్‌పైన ఉమ్మేస్తే అది తిరిగి బండి సంజయ్ మీదే పడుతుందని అన్నారు. బండి సంజయ్ చిల్లర మాటలు మానుకో వాలని, బుద్ధి తెచ్చుకోవాలని సూచిం చారు. కేసీఆర్‌పైన కానీ, వారి కుటుం బంపైన అల్లరి, చిల్లర మాటలు మాట్లాడితే ఊరుకోబో మని హెచ్చరి ంచారు. కేసీఆర్ స్థాయిని తగ్గిం చాలని చూస్తే... బీజేపీ, బండి సంజయ్ స్థాయి తగ్గుతుంది తప్ప కేసీఆర్‌గారిది కాదని స్పష్టం చేశారు. తప్పుడు ఆరోపణలు చేసు _న్న బండి సంజయ్‌పై కేసు నమోదు చేయా లని పోలీసులను కోరినట్లు తెలిపారు. బండి సంజయ్ నోరు అదుపులో అదుపులో పెట్టకుంటే విద్యార్థిలో కం గట్టి గుణపాఠం చెబుతుందని, బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలే కనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బండి సంజయ్ ఆరోపణ నిరూపించకపోతే తెలంగాణ ప్రాంతంలో అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరిం చారు. మొదటి నుంచి బండి సంజయ్ కేసీఆర్ గారిపై అసత్య ఆరోప ణలు చేస్తున్నారని, సంబ ంధం లేని విష యాల్లో కేసీఆర్‌ని బద్నాం చేసే కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. బండి సంజయ్ చిల్లర మాటలు తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. సంజయ్ తెలం గాణ రాష్ట్రానికి తెచ్చిన నిధులు ఏం లేవని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాల పై బీజేపీ వివక్షను ప్రజాక్షేత్రంలో ఎండగడు తామని, మో డీ కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపైన పెత్తనం చెలయించాలని చూస్తే ఇక్కడి ప్రజలు సహించబోరని హెచ్చ రించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయ కులు, రూరల్ జిల్లా కోఆర్డినే టర్ లంక రాజ్‌గోపాల్, పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధికాదు



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

క్షయ వ్యాధి నిర్మూలనకు సకాలంలో క్రమం తప్పకుండా వైద్యచికిత్స పొందడం, మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించవచ్చునని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. మార్చి,24 ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంను పురస్కరిం చుకొని కాకతీయ మెడికల్ కళాశాల సమావేశ మందిర ంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని ఐదు గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు, క్షయ వ్యాధి నిర్మూలనకు గాను డాక్టర్లు సిఫారసు చేసిన ప్రకారం క్రమం తప్పకుండా మందులు నియోగించడ ంతో పాటు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఈ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధికాదని కలెక్టర్ తెలిపారు. (అవును మనం టీబిని అంతం చేయగలం) భాగస్వాములు అందరూ సంకల్పంతో కృషి చేయడం, లోపాలను గుర్తించి సరిదిద్దడం ,మెరుగైన సేవలు అందించడం ద్వారా 2025 నాటికి టీ బి రహిత తెలంగాణ , భారతదేశం కోసం కృషి చేయడం జరుగుతున్నది. హనుమకొండ జిల్లాలోని 26 ప్రభుత్వాసుపత్రులను కలుపుకొని సేవలు అందించేందుకు గాను మూడు ట్రీట్మెంట్ యూనిట్స్‌గా హనుమకొండ ,ముల్కనూరు, పరకాలలో పనిచేస్తున్నాయి వ్యాధి నిర్ధారణ మరియు ఫాలో అప్ సేవల కోసం జిల్లాలో 6 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. జిల్లా క్షయ నివారణ కేంద్రంలో సిబి నాట్ ,ట్రూ నాట్ మిషన్స్, వ్యాధి నిర్ధారణ కోసం కాకతీయ వైద్య కళాశాలలో టీబీ కల్చర్ డిఎస్టి లేబరేటరీ పని చేస్తున్నది. ప్రతి టీబి వ్యాధిగ్రస్తునికి మంచి పోషకాహారం తీసుకు నేనెందుకు నెలకు రూపా యలు వెయ్యి రూపాయల నగదు,చికిత్స కాలంలో అతని ఖాతాలోకి జమ చేయబడుతున్నది అలాగే ఖరీద్కైనటు వంటి మందులు పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతున్నది. 2022లో టీబి కేసుల నమోదు గతంతో పోలిస్తే 40 శాతం తగ్గినందుకుగాను జిల్లాకు సిల్వర్ మెడల్ అందించడం జరిగింది . 2024లో టీబీలక్షణ ములు ఉన్న 22770 మందికి గాను 20956 (92%) పరీక్షలు నిర్వహించడం జరిగింది.. టీబీ వ్యాధి నిర్ధారించి న 1848 మందికి చికిత్స అందించడం జరిగింది (హనుమకొండ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 1088, పరకాల ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 237,ముల్కనూరు పరిదిలో 208)అలాగే 774 మందికి నిక్షయ్ పోషణ ద్వారావారి చికిత్స కాలంలో నెలకు వెయ్యి రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరిగింది .2025 జనవరి నుండి ఇప్పటివరకు 363 కేసులు గుర్తించడం జరిగింది. డాక్టర్‌తో పాటు వారి సహాయకులు పూర్తిగా స్వచ్ఛందంగా సేవలు అందించాలని, క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రపంచ క్షయ వ్యాధి దినం సందర్భంగా 24 మార్చ్ సోమవారం రోజు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలకు అనుగుణంగా ఉదయం 9 గంటలకు భద్రకాళి టెంపుల్ ఆర్చ్ నుండి కాకతీయ వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం వ్యాధి గ్రస్తులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తామని ఉద్యో గులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య, వైద్యదికారులు, పాల్గొన్నారు

# నకిరేకల్ పదో తరగతి పేపర్ లీక్

- విద్యా వ్యవస్థపై మాయని మచ్చ"

**నల్డొండ, తెలంగాణ ముచ్చట్లు :**

నల్గొండ జిల్లా నకిరేకల్లో పదో తరగతి పరీక్ష పత్రం లీక్ అంశం విద్యా వ్యవస్థపై మరోసారి చెరగని మచ్చగా నిలిచింది. ఈ ఘటనలో 12 మంది పై కేసులు నమోదు చేసారు. ఒక విద్యార్థిని రెండు సంవత్సరాల పాటు డిబార్ చేయబడింది.నల్గొండ జిల్లా నకిరేకల్ లో పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజే పదవ తరగతి తెలుగు పేపర్ లేకేజి వ్యవహారం వెలుగులోకివచ్చింది. "మార్చి 24, 2024 న నకిరేకల్లో పదో తరగతి తెలుగు పరీక్ష పేపర్ లీక్ కావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగించింది. పరీక్ష ప్రారంభమైన కొన్ని నిమిషాలకే పేపర్ బయటకు రావడం విద్యా వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించింది. ఈ ఘటన నకిరేకల్లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి లీక్ అయింది. దీనికి బాధ్యుడైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతించకపోవడం, కట్టుదిట్టమైనా నిఘా వున్నా పేపర్ ఎలా లీక్ అయ్యింది అనే దానిపైన అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఈ లీకేజీ ఎలా జరిగింది? ఎక్కడి నుండి మొదలైంది? అసలు సూత్రధారులు ఎవరు? ఈ విషయాలన్నీ రాబట్టేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై పోలీసులు 12 మంది పై కేసులు నమోదు చేశారు. అందులో 6 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. అరెస్టైన వారిలో ప్రైవేట్ స్కూల్ టీచర్ గునుగుంట్ల శంకర్, జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు బ్రహ్మదేవర రవిశంకర్, చిట్ల అశోక్, బండి శ్రీను, చిట్ల శివ, ఒక బాలుడు ఉన్నారు. మిగిలిన నిందితుల్లో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అలాగే ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు అధికారులు, సిబ్బందిపై విద్యాశాఖ చర్యలు చేపట్టింది.

## నయీమ్ ఆస్తులపై
# అక్రమార్కుల కన్ను



**నల్గొండ, తెలంగాణ ముచ్చట్లు :**

నయీమ్ ఎప్పుడో ఎన్‌కౌంటర్‌లో పోయాడు. కానీ.. అతను సంపాదించిన అక్రమాస్తులు అలాగే ఉన్నాయి. ఇప్పుడు.. నయీమ్ పేరుపై ఉన్న అక్రమ భూములపై కొందరి కన్నుపడింది. సిట్ విచారణతో.. నయీమ్‌కు సంబంధించిన భూముల్ని ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టింది. కానీ.. కొందరు బడాబాబులు అధికారులతో కలిసి.. ఆ భూముల్ని రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుస్తు న్నారు. ఇప్పుడు మీరు చూస్తున్న ఈ వెంచర్.. చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలోనిది. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా పేరిట భారీ హోర్డింగులు పెట్టి.. 222 ఎకరాల లే అవుట్ అంటూ ప్రకటనలిస్తున్నారు. అయినా.. అధికారులు పట్టించుకోవట్లేదు.1991లో ఎస్వీఎస్ రియల్ పేరుతో.. 108 ఎకరాల స్థలం ఇది. తర్వాత.. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా వాళ్లు కొనుగోలు చేసి.. 222 ఎకరాల మెగా లేఅవుట్‌గా డెవలప్ చేశారు. ప్లాట్లు అమ్మేస్తున్నారు. అక్కడున్న పరిస్థితుల్ని తెలుసుకోగా.. కేవలం 108 ఎకరాల భూమి మాత్రమే లేఅవుట్‌కి సంబంధించింది. సర్వే నెంబర్ 12, 13, 14లో ఉన్న 56 ఎకరాలు నయీమ్ పేరిట ఉన్న భూములు. అదేవిధంగా సర్వే నెంబర్ 17, 18లో 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇలా.. మొత్తంగా 80 ఎకరాల భూముల్ని.. అక్రమంగా వెంచర్‌లోనే కలిపేశారు. 108 ఎకరాలున్న లేఅవుట్‌ని.. 222 ఎకరాలుగా చూపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని బిగ్ టీవీ వెలుగులోకి తీసుకురావడంతో.. హోర్డింగుల్లో 222 ఎకరాలు కనబడకుండా కవర్ చేశారు. విజయవాడ హైవే నుంచి వెంచర్‌లోకి వేసిన రోడ్డుకు.. 30 ఫీట్ల వరకే పర్మిషన్ ఉంది. అడ్డదారిలో.. 60 ఫీట్ల రోడ్డు కోసం పర్మిషన్ తెచ్చుకోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా వెంచర్ వ్యవహారాన్ని.. యాదాద్రి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై సీరి యస్‌గా స్పందించిన అధికార యంత్రాంగం.. ఆర్డీవోతో విచారణ జరిపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి.. లే అవుట్ కేవలం 108 ఎకరాలు మాత్రమేనని చెబుతు న్నారు. జనాన్ని మోసం చేసేలా.. 222 ఎకరాలుగా చూపుతూ.. ప్రభుత్వ భూమిని కాజేయాలని చూసిన విజయ్ జేబీ ఇన్‌ఫ్రాపై చర్యలు తీసుకుంటామంటున్నారు. నయీమ్ పేరిట ఉన్న భూములు నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ.. కొందరు బడా వ్యాపారులు రాజకీయ పలుకుబడితో, అధికారుల అండదండలతో కలిసి అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి మీడియా జిల్లా కన్వీనర్‌గా అభిషేక్




**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** మానవ హక్కుల సంఘం సోషల్ మీడియా వరంగల్ జిల్లా కన్వీనర్ గా గీసుగొండ మండలం ఎలు కుర్తి హవేలీ గ్రామానికి చెందిన అయిలోని అభిషేక్‌ను నియమి స్తూ స్టేట్ చైర్మన్ బద్దిపడి గా శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందు కు నేషనల్ చెర్మెన్ డాక్టర్ మహమ్మద్ యాసీ న్, వరంగల్ జిల్లా అద్యక్షులు గంగుల అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి సంస్థలో తన కర్తవ్యాన్ని క్రమశిక్షణతో నెరవేస్తానని తెలిపారు. ఎల్లప్పుడూ రాష్ట్ర అధ్యక్షులకి జిల్లా సభ్యులకు అన్ని విధాలుగా సహకారం అందజేస్తానని అన్నారు. పేద ప్రజల తరపున చట్టపరమైన దిశలో మానవ హక్కుల చర్యలో తోడ్పాటును నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆపదలో ఉండే వారికి ఎన్ హెచ్ ఆర్ సి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## 4న గిరిజన భవన్‌లో జాబ్‌మేళా

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోగల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేది: 04-04-2025 శుక్రవారం ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పీ.ఓ తెలిపారు. విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ. పి.జి. ఐటిఐ, డిప్లొమా, బి. ఫార్మసి, ఎం. పార్మసి, డి. ఫార్మసి, ఏ,ఎన్,ఎం జిఎన్ఎమ్ యంబి ఏయంసిఏ మరియు బి టెక్ చదివిన వాళ్లు అర్హులని తెలిపారు. ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ బయోడేటా మరియు విద్యార్హత జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగ ఫలమే ఎస్సీ వర్గీకరణ



**ఆత్మకూరు, తెలంగాణముచ్చట్లు :** మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ముప్పై ఏళ్ళు అలుపెరగని పోరాట ఫలితం గానే చట్ట భద్దత వచ్చిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఆదివారం రాత్రి ఆత్మకూరు మండలం, నీరుకుళ్ల గ్రామంలో విజయోత్సవం నిర్వహించారు. గోవిందు నరేష్ హాజరై గ్రామ కూడలిలో అంబేద్కర్ విగ్రహా నికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనం తరం గ్రామంలో డప్పు సప్పుసప్పులతో ర్యాలీ నిర్వ హించి అంబేద్కర్ జంక్షన్ వద్ద గ్రామస్తులను ఉద్దే శించి నరేష్ మాదిగ మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగ, మాదిగ ఉప కులాలను సమీకరించి ముప్పై ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. పోరాటంలో ఎన్నో అవరోధాలు, ఇబ్బందులు, కుట్రలు, నిర్బందాలు వచ్చిన మడమ తిప్పని పోరాటం చేశారని అన్నారు. పోరాటంలో మాదిగ అమరుల త్యాగాలు మరువలేని దని కొనియాడారు. కృష్ణ మాదిగ మిలి టెంట్ స్థాయి ఉద్యమాలు చేస్తూనే, అన్ని రాజకీయ పార్టీల ను, దేశ ప్రధానిని మాదిగ సభకు తీసుకొచ్చి, మెప్పించారని ఆయన పేర్కొన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రింకోర్టు ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని గుర్తించి, వర్గీకరణకు అనూలమైనా తీర్పు ఇచ్చిందని నరేష్ గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని కృష్ణ మాదిగ రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం తో అన్ని రాజకీయాల పార్టీల సహకారంతో అసెంబ్లీ లో ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సుకుమార్, నాయకులు సూరన్న, మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు అర్షం. స్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు, మాజీ సర్పంచ్ బలరాం, అంబేద్కర్ సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## తూము ఆక్రమించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** పుల్లాయికుంట తుమును ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని లెనిన్ నగర్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. సాగర్ కోరారు. సోమవారం ప్రజావాణిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లాయికుంట తూము ఆక్రమణ ను తొలగించి వరద ముంపు నుండి 250 కుటుంబాలను కాపాడాలని కోరారు. రంగ శాయిపేట లెనిన్ నగర్ 42వ డివిజన్ పరిధిలో ఉన్న పుల్లాయికుంట తూము ఆక్రమణకి గురైంది అన్నారు. ఒక ప్రైవేట్ వ్యక్తి తూమును ఆక్రమించుకున్నారన్నారు. దీని వలన లెనిన్ నగర్ ఆర్.టి.ఎ. ఆఫీస్ ప్రాంతం గత సంవత్సరం వర్షాలు కురిసిన సందర్భంగా వరద ముంపునకు గురైందన్నారు. అప్పుడు అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్ళామన్నారు. పై నుండి వచ్చే వరద నీరు పుల్లాయికుంటలో చేరి తూము ద్వారా క్రిందికి వెళ్ళేదని, దానిని ఒక ప్రైవేట్ వ్యక్తి ఆక్రమించుకొని ఆ నీటి ప్రవాహాన్ని బయటికి వెళ్ళడానికి 5 ఫీట్ల పైపు అండర్ గ్రౌండ్లో వేసి ఆ తూమును పూడ్చి వేశాడని ఆరోపించారు. దీంతో నీరంతా ఆగి 250 కుటుంబాలు వరదలో మునిగి పోతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. తూమును ఓపెన్ గా వుంచాలని, అలాగే ఆక్రమిం చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి గుంటి కుమార్, కోశాధికారి గొడుగు సంతోష్, ఉపాధ్యక్షుడు అబ్బోజు రాజు, సభ్యులు శ్రీనివాస్, తిరుమలేశు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు :** హన్మకొండ జిల్లా పరకాల సీఎస్ఐ పాఠశాలలో 1984-85లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం హనుమకొండ 100ఫీట్ రోడ్‌లోని ఓ అపార్ట్మెంట్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్య బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఆనాటి హెచ్ఎం థామాస్ పుట్టిన రోజు కావడంతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 40 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయుల మరియు పాఠశాల సిబ్బందిని పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన గురువులకు జీవితాంతం రుణపడి ఉంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసింహ రామయ్య, పిఈటి జేమ్స్, డీ.కోర్నెల్, పౌల్, ఆటండర్ తిప్ప పౌల్ తదిరులు పాల్గొన్నారు.

## టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్. ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీగా ఇటీవల ఘన విజయం సాధించిన పింగిళి శ్రీపాల్ రెడ్డికి డైట్ కళాశాల 1992-93 క్లాస్ మేట్స్ ఘనంగా సన్మా నించారు. ఎర్రగట్టుగుట్టలోని మిత్ర పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తన విజయంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, అదేవిధంగా టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 24/7 అందుబాటులో ఉండి విద్య, సామాజిక సమస్యలపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ సమావేశానికి డాక్టర్ సంగని మల్లే శ్వర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ చిన్న నాటి మిత్రుడు, క్లాస్ మేట్ శ్రీపాల్ పది సంవత్సరాల సర్వీస్ వదిలి పెట్టి ప్రజాక్షేత్రంలోకి రావడం చాల సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో హాజ రైన ప్రతి ఒక్కరు ఆయా సంఘాలకు, వ్యక్తిత్వాలకు అతీతంగా 32 సంవత్సరాల మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం సన్మాన పత్రం ఆనందా చారి పఠనం చేయగా శ్రీపాల్, ఆయన సతీమణి డాక్టర్ నవితను శాలువా, గజమాల మెమెంటోతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో డి రమేష్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్, బిల్లా సుధీర్ రెడ్డి, శ్రీనాధ్, డాక్టర్ సదయ్య, ఏ.మల్లయ్య, సౌభాగ్యలక్ష్మి కృష్ణవేణి, సరళ, శ్రీధర్, వసుందర భానుప్రకాష్ రెడ్డి, చల్లా రాజిరెడ్డి, గోలి నవీన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రమేశ్, కోలా శంకర్, అలివేలు మంగ, శ్రీనివాస్, సరిత, లక్ష్మారెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట అభివృద్ధిని గాలికొదిలేసిన హరీష్ రావు

**చిన్నకోడూరు, తెలంగాణ ముచ్చట్లు :** సిద్ధిపేట నియోజకవర్గ అభివృద్ధిని ఎంఎల్ఏ హరీష్ రావు గాలికొదిలేసి ,కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యప్రచారాలు చేస్తూ కాలమెల్లదీస్తున్నాడని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. సమావేశంలో అయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హరీష్ రావు కు సిద్ధిపేట నియోజక వర్గంలో కేవలం కమిషనులు వచ్చే పనులు మాత్రమే చేసి అభివృద్ధి పట్టించుకోలేదని ,ఇప్పుడు పూర్తి స్థాయిలో సిద్ధిపేట నియోజకవర్గాన్ని గాలికొదిలేసి రాజకీయాలు చేస్తూన్నాడని మండిపడ్డారు.కేవలం కాంగ్రెస్ పార్టీని,సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించడమే హరీష్ రావు పనిగా పెట్టుకున్నారని ,కాంగ్రెస్ పార్టీపై కానీ సీఎం రేవంత్ రెడ్డి పై అవాక్కులు చెవాక్కులు పేలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులూ ,కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు .కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు .కాంగ్రెస్ పార్టీతో సబండ వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ,ఎస్సి రిజర్వేషన్ బిల్లు తేవడం చారిత్రాత్మకం నిర్ణయం అన్నరు.సిద్ధిపేట నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులూ కోరిమి రాజు ,మందపల్లి సంపత్ ,కల్లూరి నర్సయ్య ,నరేష్ ,మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గడ్డం కేశవమూర్తికి సన్మానం




**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** గోవాలో జరిగిన 47వ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తిని ప్రెస్ క్లబ్ బాధ్యులు సన్మానించారు. నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్స్ వెటరన్ విభాగంలో 55 ప్లస్‌లో గడ్డం కేశవ మూర్తి గుజరాత్ , రాజస్థాన్ , జట్టు క్రీడాకారులను సునాయాసంగా ఓడించారు. జాతీయస్థాయి మెయిన్ డ్రాలో ప్రవేశించి ఝార్ఖండ్ జట్టు క్రీడాకారులపై 21-13, 21-11 స్కోరుతో విజయం సాధించారు. ఆరుపదుల వయసులో మాటల్లోనే కాకుండా క్రీడల్లో కూడా అద్భుత ఫాంతో పథకం సాధించిన గడ్డం కేశవమూర్తిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్‌లు శాలువాకప్పి, జ్ఞాపిక అందించి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి సలహాలు, సూచనలు క్లబ్‌కు అవసరమని, నిరంతరం జర్నలిస్టుల పక్షాన నిలుస్తూ తన వాద్దాటితో తప్పొప్పు లను నిర్భయంగా వెల్లడించే గొప్పననసున్న నాయకుడు కేశవమూర్తి అని కొని యాడారు. ఎంతో క్రమశిక్షణతో ఉంటే తప్ప 59 ఏళ్ల వయస్సులో షటిల్ ప్లేయర్ గా రాణించడం సాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, ఈసీ మెంబర్ దిలీప్, జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు కక్కెర్ల అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

## సత్యరాజ్ ఉపారపునకు సేవారత్న అవార్డు



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :** రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ స్థాపించి వివిధ సామాజిక సేవా కార్య క్రమాలు చేపట్టిన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల వాసి సత్యరాజ్ ఉపారపుకి సేవా రత్న పురస్కారం వరించింది. సామాజిక సాహిత్య, సాంస్కృతిక, సేవా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన స్వర్ణ నంది సేవా రత్న పురస్కార ప్రాదానోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తొలి చైర్మన్ జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా సామాజిక సేవకులు సత్యరాజ్ ఉపారపు సేవా రత్న పురస్కారం అందుకున్నారు. వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిని ఎంపిక చేసి ఈ అవార్డులు అందించడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ వినియోగ దారుల మండలి అధ్యక్షులు మంధాడి కృష్ణ రెడ్డి,మహేందర్ రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.


Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in